

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 8 ఫిబ్రవరి 2025 11 పేజీలు


# అట్టహాసంగా నామినేషన్లు..








## - పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్లు దాఖలు..
## - డప్పు చప్పుళ్ళ మధ్య భారీగా ర్యాలీలు
## - తరలి వచ్చిన అభిమానులు,అనుచరగణం



సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి శుక్రవారం రోజున భారీ ఎత్తున నామినేషన్లు దాఖలయ్యాయి .శుక్రవారం మంచి రోజు కావడంతో పలువురు అభ్యర్థులు నామినేషన్ వేశారు. డప్పు చప్పుల మధ్య వందలాది మందితో ర్యాలీగా వచ్చి కలెక్టరేట్లో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ ప్రసన్న హరికృష్ణ శుక్రవారం అనుచరగణం, మద్దతుదారులు, అభిమానులు, పట్టభద్రులు భారీగా వెంట తరలిరాగా నామినేషన్ ధాఖాలు చేసారు. కరీంనగర్ ఎస్సారార్ కాలేజీ నుండి ఓగ్గు డోలు నృత్యాలు, అభిమానుల నృత్యాలతో ఓపెన్‌టాప్ జీపులో కోర్టు చౌరస్తా, ఆర్ అండ్ బి గెస్ట్ హుజ్ , తెలంగాణ చౌక్ ,ప్రతిమ మల్టీప్లెక్స్ మీదుగా కలెక్టరేట్ చేరుకుని తన నామినేషన్‌ను ధాఖాలు చేసారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్‌లో నామినేషన్ దాఖలు చేశారు. ఫిబ్రవరి 10వ తేదీన రెండో సెట్ నామినేషన్ దాఖలు చేయనున్నానరని తెలిపారు. భారీ ఎత్తున ర్యాలీ చేపట్టబోతున్నామని చెప్పారు. నరేందర్ రెడ్డితోపాటు ఆయన కుటుంబీకులు, సన్నిహితులు పాల్గొన్నారు. పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా లక్ష్ స్కూల్స్ అధినేత ముస్తాక్ అలీ అభిమానులతో ర్యాలీగా వచ్చి నామినేషన్ దాఖలు చేశారు. బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి పార్టీ నాయకులతో వచ్చి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రలు అందజేశారు. మాజీ మేయర్ రవీందర్ సింగ్ పట్టభద్రుల స్థానానికి నామినేషన్ వేశారు .అదేవిధంగా నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల నుండి పలువురు అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు.

(వివరాలు లోపలి పేజిల్లో)











# అంగరంగ వైభవంగా శ్రీవారి కళ్యాణోత్సవం





సూర్య కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ మార్కెట్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంలో జరిగింది. పండితుల వేదమంత్రోత్సవాల మధ్య .. భాజ భజంత్రీలతో స్వామివారి కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది. బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. వీరితో పాటుగా సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎలక్షన్ కోడ్ అమలుతో నిరాహార దీక్షలు విరమణ.

**- కోడ్ ముగిసిన వెంటనే మళ్లీ దీక్షలు చేస్తామన్న రైతులు - కెనాల్ తీస్తే సర్వంకోల్పోతామని ఆవేదన.**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో మూడు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న బాధిత రైతులు ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున తమ రిలే నిరసన తాత్కాలికంగా విరమిస్తున్నట్లు కెనాల్ బాధిత రైతులు తెలిపారు. ఎలాంటి ప్రయోజనం లేని ఎల్ 21 మైనర్ కెనాల్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్ష చేపట్టి ప్రస్తుతం మూడు రోజులు గడుస్తున్న ఎలక్షన్ కోడ్ ఉన్నందున ఈ రిలే నిరాహార దీక్షను వాయిదా వేస్తున్నాం. ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడుమూల్చిన తర్వాత మళ్లీ శ్రీలే నిరాహార



దీక్షను కొనసాగిస్తామని రైతులు తెలిపారు. ఈ కెనాల్ తో దళిత, బిసి, సన్న చిన్న కారు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి ఆనుకొని ప్రధాన రహదారి గుండా ఉన్న, ఎంతో విలువైన వ్యవసాయ భూముల నుండి ఈ కాలువ తీయడానికి సర్వే చేశారని, ఈ కాలువ తీస్తే తాము సర్వస్వం కోల్పోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్న పరిస్థితిని గమనించి ను కాలువను రద్దు చేయాలని అధికారులను కోరుతున్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే మళ్లీ యధావిధంగా రిలే నిరాహార దీక్షలు చేపడతామని 31మంది బాధిత రైతులు తెలిపారు. ఈ రిలే నిరాహార దీక్షలో రైతులు మంతెన మహేందర్, జేరిపోతుల సిద్ధార్థ, మంతెన బాబు, వంతడుపుల వెంకటేష్, వంతడుపుల తిరుపతి, జీల సంపత్ యాదవ్, జీల రవి, మల్లేష్, సంపత్, మహిళా రైతులు, తదితరులు పాల్గొన్నారు.

---

### రాబోయే వేసవిలో త్రాగునీటి ఎద్దడి రాకుండా

# ముందస్తు చర్యలు చేపట్టాలి

**- ఇంటి పన్నులను 100% పూర్తిగా వసూలు చేయాలి - జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రాబోవు వేసవికాలంలో తాగునీటికి సమస్యలు ఏర్పడకుండా ముందస్తుగా పకడ్బందీ చర్యలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికాం౦లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని మండ లాల పరిధిలోని మిషన్ భగీరథ అధికారులు ఎంపీడీవో ఎంపీఓలతో ఏఈ అధికారులులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రాత్రాగు నీటి సరఫరా లో భాగంగా చేపట్టిన పనులు, ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతున్న ఆవాసాలు, వాటర్ సోర్స్, ఇబ్బందులు తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఇంట్రాలో లీకేజీ, మరమ్మత్తు వంటి పనులు ఏవైనా ఉంటే వెంటనే చేపట్టాలని అన్నారు. జిల్లాలో ఏదైనా ఆవాసాలకు గ్రిడ్ వాటర్ అందడం లేదా వంటి వివరాలను మండలాల వారీగా కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వాటర్ డ్రింగ్ ఎస్సారెస్పీ




పైప్ లైన్ బల్క్ సమస్య నెల రోజులలో పూర్తి అవుతుంది అన్నారు. గత సంవత్సర వేసవికాలం ఉన్న సమస్యలను దృష్టి లో ఉంచుకుని తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రిడ్ %=ఔ% అధికారుల సమన్వయంతో చేసుకుంటూ మండల స్థాయిలో సమస్యలను ఎంపీడీవో జిల్లా స్థాయిలో దృష్టికి తీసుకువచ్చి వెంటనే నిధులు మంజూరు చేస్తాము అన్నారు. నీటిపారుదల శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ నీటి వనరుల ప్రాజెక్టు లలో త్రాగు నీరు సరఫరాకు వీలుగా వాటర్ లెవల్స్ మెయింటైన్ చేయాలని. త్రాగు నీటి సరఫరా సంబంధించి లీకేజిలు, పంప్ మరమ్మత్తు ఏవైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని ఆయా మండలాల వారీగా ఇంటి పన్ను చెల్లింపు శాతం వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో కచ్చితంగా 100% ఇంటి పన్ను వసూ లు చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశిం చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల ఎలక్షన్లకు సిద్ధంగా ఉండాలని జడ్పిటిసి ఎంపిటిసి ఎలక్షన్లను రెండు దశల్లో స్థానిక సంస్థల నిర్వహణ ఉంటుందని. ఎలక్షన్ నోటిఫికేషన్ ఏ సమయంలో వచ్చిన ఎంపీడీవోలు ఎంపీ ఓలు తమ తమ పరిధిలోని ఓటర్ల జనాభా ఎస్సీ ఎస్టీ బీసీ జనాభా పురుషులు మహిళల ఓటర్ లిస్టును, పోలింగ్ స్టేషన్లను కౌంటింగ్ సెంటర్లను సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి గౌతమ్ రెడ్డి, డిపిఓ మధన్ మోహన్, డి ఈ ఈ, మిషన్ భగీరథ అధికారులు ఏ .ఈ .లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

---

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపి పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధిస్తారు

**- మాజీ మేయర్ సునీల్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపి పార్టీకి చెందిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్స్ అభ్యర్థి మల్క కొమురయ్యలు భారీ మెజారిటీతో విజయం సాధిస్తానని మాజీ మేయర్ సునీల్ రావు అన్నారు. శుక్రవారం కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశాలు ఆయన మట్లాడుతూ ప్రజల మద్దతుతో, బీజేపీ పార్టీ శ్రేణుల కృషితో గెలుస్తారని స్పష్టంగా అర్థమవుతుంది. బీజేపీలో అభ్యర్థుల ఎంపికనే విజయానికి మార్గం అన్నారు. అభ్యర్థులు ఇద్దరు ఎలాంటి మచ్చలేని నాయకులు. సామాజిక సేవ చేసే వ్యక్తులు... పార్టీకి కట్టుబడి ఉన్న వ్యక్తులు అందరికి ఆమోద యోగ్యమైన వ్యక్తులను నిర్ణయించడం పార్టీ గొప్పతనం. దీనికి అనువుగా ప్రజలు కూడ బీజేపికి మద్దతు పలుకుతున్నారు అని అన్నారు. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సజయ్ కుమార్ నాయకత్వంలో రాబోయే 20 రోజులు



పార్టీ శ్రేణులమంతా ఐక్యమత్యంగా అభ్యర్థుల విజయానికి కృషి చేస్తాం అని అన్నారు. కొత్త అభ్యర్థులను తెచ్చి టికెట్లు ఇచ్చుకున్న దౌర్భాగ్య పరిస్థితి కాంగ్రెస్ పార్టీలో ఉంది. బీజేపీ పార్టీ సంఘు ప్రచార కర్తలుగా పని చేసిన నాయకులను ప్రజా క్షేత్రంలో పోటికి దింపింది. బీజేపీ పార్టీ నిబద్ధతో అభ్యర్థులను బరిలోకి దింపింది అదే మా పార్టీ గొప్పతనం. అత్యధిక ఓట్లు ఉన్న జిల్లా కరీంనగర్ లో మా పార్టీ శ్రేణులమంతా కలిసి బండి సంజయ్ నాయకత్వం లో కార్యచరణ ప్రకారం ప్రతి ఓటర్ ను కలిసి మద్దతు కోరుతాం అని అన్నారు. నా విదేశీ పర్యటనపై బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో పెడుతున్న వ్యాఖ్యలను వారి విధేయతకి వదిలేస్తున్నారని అన్నారు. మీ నాయకుని లాగా దేశాల పర్యటన చేసే వ్యక్తినైతే కాదు. డిసెంబర్ 31, జనవరి1, 2 మీ నాయకులు ఎక్కడ ఉన్నారో మీరే ప్రశ్నించుకొవాలి. డిసెంబర్ 31 వచ్చిన పండగలు వచ్చినా ప్రజల మద్య ఉండే పనిచేశాం తప్పా... మీ నాయకుడిలా శ్రీలంకల, దుబాయ్ దేశాల్లో ఎంజాయ్ చేసే అలవాటు మాకు లేదు. మీ నాయకుడిలా ప్రతి రెండు నెలలకు ఒకసారి విదేశాలకు వెళ్లి మసాజ్ లు చేస్కునే ఆలోచన మాకు లేదు. మీ నాయకునిలా ఎవ్వరితో పడితే వారితో అసభ్యకరంగా వ్యవహరించడం మాకు రాదు. గతంలో వీకెండ్ మస్తీ, క్రాకర్ షోలలో మీ నాయకుడి చేసిన కార్యక్రమాలు ప్రజలందరికి తెలుసు. మేము ఫ్యామిలీతో టూర్ వెళ్లాం... దాన్ని వేరేలా వక్రికరిస్తే వారి విజ్ఞత అని అన్నారు.

---

## జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏసీబీ అధికారుల సోదాలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని విజయపురి కాలనీలోని హన్మకొండ డిటిసి పుప్పాల శ్రీనివాస్ బంధువుల ఇంట్లో ఏసీబీ అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించారు. డీటీసీపై ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయని అందిన ఫిర్యాదు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆయన బంధువులు, సన్నిహితుల ఇండ్లలో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ రమణ మూర్తి తన సిబ్బందితో కలిసి జగిత్యాలలో సోదాలు నిర్వహించి పలు రికార్డులు స్వాదీనం చేసుకున్నారు.

# పట్టభద్రుల సాధికారత, సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే శక్తిని అవుతా

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మెతుకు హేమలత పటేల్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గ్రామీణ ప్రాంతాల్లో వెనకబడిన ప్రాంతాల నిరుద్యోగుల సమస్యలు, ఉద్యోగుల గ్రావిటీ,ెఎన్షన్,ఇన్స్యూరెన్స్, ఈపీఎఫ్, వాళ్లు ఎదుర్కొ ంటున్న సమస్యల పరిష్కారానికై పోరాటం చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మెతుకు హేమలత పటేల్ అన్నారు. శుక్రవారం ఆమె కరీంనగర్ కలెక్టరేట్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీకి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారత తో బావి తరాల భవ్యమైన బాట ద్యేయంగా , గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యత నిర్మూలనే కాంక్షగా పోరాడుతానని అన్నారు. ఉద్యోగుల ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలు పని వేళలు, పని ప్రాంతం, మొదలైనవి సమస్యలు ప్రభుతం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం దిశగా కృషి చేసి వారికి అండగా ఉంటానని ,నేను నమ్ముతున్నా న్యాయ చట్టం సాక్షిగా తెలియపరుస్తున్ననని అన్నారు.

## ప్రజా ప్రభంజనంతో అంగరంగ వైభవంగా

**- సాగిన మదనం గంగాధర్ నామినేషన్ ర్యాలీ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నేడు కరీంనగర్ పట్టణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మదనం గంగాధర్ ( డీఎస్పీ) ప్రజా ఆశీస్సులతో, అంగరంగ వైభవంగా తన నామినేషనను దాఖలు చేశారు. ఈ సందర్భంగా, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి, నివాళులర్పించినారు. సమాజంలోని అన్ని వర్గాల మద్దతుతో భారీ ర్యాలీగా నామినేషన్ దాఖలు చేయడానికి బయల్దేరారు. దారిపొడవునా పూల తోరణాలు అలంకరిం చబడగా, సబ్బండ వర్గాల ప్రజలు స్వాగతకల్పించారు. కళాబృందాల సాంస్కృతిక ప్రదర్శనలు కనువిందు చేయగా, మహిళలు మంగళ హారతులతో ఆశీర్వదించారు. ఈ ఎన్నికల్లో పట్టభద్ర యువత, మేధావులు, ఉద్యోగ అభ్యర్థులు గంగాధర్ కి విశేషమైన మద్దతు ప్రకటించారు.

## ఆగి ఉన్న ట్రాక్టర్ ను ఢీకొని వ్యక్తి మృతి

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామం వద్ద ఆగి ఉన్న ట్రాక్టర్ ను ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం సాయంత్రం కోరపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.... ఇల్లందకుంట గ్రామానికి చెందిన పెద్ది భాస్కర్ అనే వ్యక్తి పెద్దపల్లిలో ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ తిరిగి స్వగ్రామమైన ఇల్లందకుంటకు వస్తుండగా మార్గమధ్యంలో కోరపల్లి గ్రామంలో ఆగి ఉన్న ట్రాక్టర్ ను వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య వర్షిని, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భాస్కర్ మృతితో ఇల్లందకుంట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు జమ్మికుంట సిఐ వరంగ%శీ%టి రవి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com




## ఒమన్‌లో కన్నులపండువగా రాజన్న కళ్యాణం

### - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు

**సూర్య వేములవాడ**

ఒమన్ (మస్కట్) దేశంలోని బర్క సిటీ ఒమన్ తెలంగాణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. స్వామి వారికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పట్టు







వస్త్రాలు సమర్పించారు. స్వామివారిని దర్శించు కొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేముల వాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం తొలిసారిగా మస్కట్‌లో జరగడం ఆనందదాయకం అన్నారు. భక్తుల కోర్కెలు తీర్చే స్వామివారి కృప అందరికీ ఉండాలని, దేశ విదేశాల్లో ఉన్న భక్తులకు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. నిర్వాహకులకు ధన్యవాదాలు తెలుపుతూ, సనాతన ధర్మాన్ని, ఆలయ మహోత్సవాలను ప్రపంచానికి చాటుతున్న ఒమన్ ప్రవాస తెలంగాణవాసుల త్యాగం, భక్తి అభినందనీయం అని కొనియాడారు. తెలంగాణ గల్ఫ్ కార్మికులు తమ వేదనను మరిచిపోయి, రాష్ట్ర సంస్కృతిని విదేశాల్లో పరిరక్షిస్తూ బ్రహ్మోత్సవాలు, కళ్యాణ మహోత్సవాలు, పండుగ వేడుకలు నిర్వహించడం గర్వించదగిన విషయం అన్నారు. తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

## భవన నిర్మాణ జిల్లా మూడవ మహాసభ కరపత్రం ఆవిష్కరన

**సూర్య బోయినపల్లి**

భవన నిర్మాణ జిల్లా మూడవ మహాసభ కర పత్రం ఆభవన నిర్మాణ జిల్లా మూడవ మహాసభ కరపత్రం ఆవిష్కరించరు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి కాడారి రాములు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, పెరుగుతున్న నిత్యావసరాలకు అనుగుణంగా కనీస వేతనాల చట్టం లాంటివి కూడా రద్దయ్యే ప్రమాదం ఉంది. కార్మిక కుటుంబాలు బతకలేని పరిస్థితి వస్తుందని, ఎఫ్ డి ఐ లకు అనుకూలంగా 44 చట్టాలను రద్దుచేసి దేశ కార్మికులను బానిసలుగా చేసే ప్రయత్నం చేసిందని, గత బిఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు లేబర్ కార్డులకు థంబ్ సిస్టం



పెట్టడంతో కార్మికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. థంబ్ సిస్టం రద్దు చేయాలని, ఆక్సిడెంట్ కు 10 లక్షలు, సహజ మరణం 5 లక్షలు, మ్యారేజ్ 1 లక్ష, డెలివరీ 50 వేలు, 55 ఏండ్లు నిండిన కార్మికులకు 5 వేల పెన్షన్, ఇవ్వాలని భవన నిర్మాణ సంక్షేమ బోర్డుకు, రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నో దరకాస్తులు పెట్టినప్పటికి, అమలు చేయడం లేదని, కార్మిక సంక్షేమ నిధిలో ఉన్నటువంటి సెస్ డబ్బులను కార్మికులకు మాత్రమే ఉపయోగించాలని, పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేసి కార్మికుల ఇబ్బందులు తొలగించాలని, బెనిఫిట్స్ అందించాలని కోరారు. వేములవాడలో ఈ నెల 21 న జరిగే భవన నిర్మాణ కార్మిక సంగం జిల్లా మహాసభను కార్మికులు, నాయకులు అందరూ విజయవంతం చేయాలని, సెంట్రింగ్, సుతారి, ఎలెక్ట్రిసియన్, ప్లంబర్, పెయింటర్, వెల్డర్, మార్బుల్, వడ్డెర లాంటి బిల్డింగ్ రంగంలో పనిచేసే కార్మికులందరు ఈ మహాసభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంగం నాయకులు రామంచ అశోక్, నల్గొండ రాజు, రవి, సుతారి సంగం నాయకులు రాజలింగం, తాహిర్ కార్మికులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలి

### - బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు పంతం రవి

**సూర్య రాజన్న సిరిసిల్ల**



భారతదేశంలో జనగణనతో పాటు కులగణను చేపట్టాలని బిసి హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు పంతం రవి డిమాండ్ చేశారు. ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేసే బిల్లు ప్రవేశపెట్టాలని, రాష్ట్రంలో బీసీ జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు పంతం రవి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీ.సీ.ల ను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తుందన్నారు. ఎన్నికలకు ముందు ఈ దేశంలోని ప్రజలందరికీ జనాభా ప్రాతిపదికన హక్కులు కల్పిస్తానని వాగ్దానం చేసిన బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత తన వాగ్దానాన్ని విస్మరించిందని ఆరోపించారు. దేశంలో రాష్ట్రంలో 50 శాతం గా ఉన్న బీసీల జీవన ప్రమాణాలు మెరుగు పడకుండా అభివృద్ధి సాధ్యం కాదన్న ఆయన, బీసీలకు సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, రెండు లక్షల కోట్లతో బీసీ సంక్షేమ, అభివృద్ధి కొరకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని, రాష్ట్రంలో బీసీ జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికల నిర్వహించాలని ఆయన తన వినతి పత్రంలో కోరారు.

## అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అయ్యప్ప ఆలయంలో మజ్జిగ పంపిణీ

**సూర్య ఇల్లంతకుంట**




మండల కేంద్రంలో నిర్మిస్తున్న శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప దేవాలయ నిర్మాణం, అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంసందర్భంగా అలయన్స్ క్లబ్ 137/A ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. గత రెండు రోజులుగా అయ్యప్ప స్వామీ ప్రతిష్ట ఉత్సవాలు కొనసాగగా హాజరైన భక్తులకు అలయన్స్ క్లబ్ అధ్యక్షులు, అల్లాడి ఆనంద్ శర్మ, ప్రధాన కార్యదర్శి కూనబోయిన బాలరాజు, కోశాధికారి మొగిల్ల బాబు, పీఆర్వో బండారి నర్సయ్య, మీడియా ఇంచార్జ్, దయ్యాల సురేష్, అలయన్స్ క్లబ్ సభ్యులు పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహేందర్ అన్న బాగున్నావా...?

### - కేటీఆర్ కేకే మహేందర్ రెడ్డిల ఆత్మీయ పలకరింపు

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలో రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ మహంకాళి దేవి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమా నికి శుక్రవారం కేటీఆర్ రాగా, అక్కడే కేకే మహేందర్ రెడ్డి ఉండడంతో ఇంట్రెస్టింగ్ ఘటన చోటు చేసుకుంది. మహేందర్ అన్న బాగున్నావా అంటూ ఆత్మీయంగా కేటీఆర్ పలకరించి ఇద్దరు ఆలింగనం చేసుకున్నారు. రాజకీయంగా పరస్పర విమర్శలు చేసుకునే వారు ఆప్యాయంగా నవ్వుతూ పలకరించుకునేసరికి అందరూ ఆశ్చర్యపోయారు.

## ఘనంగా గణపతి ధ్వజయుక్త...

### - మహంకాళి దేవి విగ్రహ ప్రతిష్ట

**సూర్య గంభీరావుపేట**





గంభీరావుపేట మండల కేంద్రంలో రెడ్డి సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గణపతి ధ్వజయుక్త శ్రీ మహంకాళి దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం కన్నుల పండుగగ నిర్వహించారు. పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ, రాచర్ల రవిచంద్ర శర్మ వేద పండితుల మంత్రోత్సవాలతో ఆలయంలో ధ్వజస్తంభ శ్రీ మహంకాళి దేవాలయ ప్రతిష్ట మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ప్రతిష్ట మహోత్సవంనకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, పీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం పంతులుతో పాటు పలువురు నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి దర్శించుకుని మంగళహారతులు, ఓడిబియ్యం, కట్నకానుకలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశైలం ముదిరాజ్ ను భారీ మెజారిటీతో గెలిపిద్దాం

### - నీలం మధు

**సూర్య సిరిసిల్ల టౌన్**



పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముదిరాజ్ ముద్దు బిడ్డ శ్రీశైలం ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు నీలం మధు, జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము కోరారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న శ్రీశైలం ముదిరాజ్ ను గెలిపించాలని ముదిరించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాల కోసం తెలంగాణ సాధించుకోవాలని ఏకైక లక్ష్యంతో తన కానిస్టేబుల్ పదవిని వదులుకొని ఉద్యమాన్ని చేతబట్టిన శ్రీశైలం ముదిరాజును ఈ పట్టభద్రుల ఎన్నికల్లో గెలిపించుకోవాలని కోరారు. గత పాలకులు, ప్రస్తుత పాలకులు బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని చట్టసభల్లో ముదిరాజులకు ఒక్క స్థానాన్ని కూడా కేటాయించలేదన్నారు. ఇప్పటికైనా ముదిరాజులు, బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఏకమై శ్రీశైలం ముదిరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## గల్ఫ్ మృతుడి కుటుంబానికి పరామర్శ

**సూర్య వేములవాడ**



దుబాయ్‌లో చనిపోయిన వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ వాసి గుడిసె మల్లేశం కుటుంబాన్ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా థామస్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 రోజుల క్రితం దుబాయిలో గుడిసె మల్లేశం బతుకు తెరువు కోసం దుబాయ్ వెళ్ళాడని, అక్కడ అతడు లేబర్ పని చేస్తుండగా మట్టి కూలి చనిపోయాడని తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు తల్లిదండ్రులు ఉన్నారని అన్నారు. కూతురు వికలాంగురాలని, కుమారుడు, కూతురు చదువుకుంటున్నారన్నారు. పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రభుత్వం నుండి సహకారం అందించాలని కోరారు. ఎవరైనా కుటుంబానికి సహకారం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మ్యకల జీవన్, మ్యాకల సంతోష్, ల్యాగల వరప్రసాద్ ఉన్నారు.

## శ్రీ సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండలం పద్మా నగర్ గ్రామంలోనీ శ్రీ సంతోషిమాత ఆలయంలో, మాఘమాసం చివరి రోజు సందర్భంగా మణిద్వీపవర్ణ పారాయణంలో భాగంగా 150 మంది మహిళలతో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించరు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లగిశెట్టి శ్రీనివాస్, జూపెల్లి రాజేశ్వరరావు, గుంటుక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సేకరణ పనులను సమన్వయంతో పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

**- కోరుట్ల, మెట్‌పల్లి రెవెన్యూ డివిజన్ కార్యాలయాలలో ఎన్ హెచ్ 63 పనుల పరిశీలన**

**సూర్య మెట్‌పల్లి**

ఎన్ హెచ్ 63 రోడ్డు విస్తరణ పనులలో భూ సేకరణ కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భూసేకరణను త్వరగా పూర్తిచేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం కోరుట్ల, మెట్‌పల్లి రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో ఎన్.హెచ్ 63 రోడ్డు విస్తరణ పనులలో వ్యవసాయ భూములు, ఇండ్లు కోల్పోతున్న వారి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. కోరుట్ల, మెట్‌పల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో గల ఎన్ హెచ్ 63 రోడ్డు పనుల పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్ హెచ్ 63 రోడ్డు



నిర్మాణం కోసం చేస్తున్న భూ సేకరణ పనులను అధికారులు సమన్వ యంతో త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులను సకాలంలో పూర్తి చేయాలని, రోడ్డు నిర్మాణంలో రైతులు, ప్రజలు ఇబ్బంది పడకుండా చేపట్టాలని, రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులు, నివాసం ఉన్న వారు. ఏర్పాటు చేసుకున్న వసతులపై ప్రభుత్వం నష్టపరిహారం కింద చెల్లించాల్సిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారి నిర్మాణంలో కోల్పోతున్న భూమి, ఇండ్లు, కట్టడాలు, చెట్లు, బోర్లు, పైపులైన్లు, ఇతర నిర్మాణాలను పరిశీలించి, వాటికి చెల్లించాల్సిన నష్ట పరిహారం అంచన విలువలను ఆయా శాఖల అధికారులు సమన్వయంతో కలిసి రికార్డులు నమోదు చేయాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవోలు జివాకర్ రెడ్డి, శ్రీనివాస్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పనుల నిధులు విడుదల చేయాలనీ సీఎంకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ

**సూర్య జగిత్యాల**

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలనే సంకల్పంతో అమ్మ ఆదర్శ పథకం అభివృద్ధి పనుల నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డికి శుక్రవారం లేఖ రాశారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంలో భాగంగా జగిత్యాల జిల్లాలోని 517 ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద రు.29.44,51 కోట్ల విలువైన పనులు మంజూరు కాగా, పాఠశాలల్లో ఇప్పటికే మహిళా సంఘాల ఆధ్వర్యంలో పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టారు.అభివృద్ధి పనుల నిధులు ఇప్పటికే రు.10.70 కోట్లు విడుదల చేయగా, మరో 18.74,51 కోట్లు విడుదల చేయాల్సి ఉందని లేఖలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద చేపట్టిన పనులకు నిధుల విడుదలలో జాప్యంతో మహిళా సంఘుల సభ్యులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా నిధులు విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డినీ కోరారు.

## ఘనంగా రమాబాయి జయంతి వేడుకలు

**సూర్య -కోరుట్ల**



సమాజంలో చైతన్యాన్ని నింపి, మహిళల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ సతీమణి రమాబాయి జయంతి వేడుకలు కోరుట్ల పట్టణంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం రమాబాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రమాబాయి బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఎంతగానో సహాయ సహకారాలు అందించారని గుర్తు చేశారు. రాజ్యాంగం రచించడంలో ఆమోదించడంలో ఆమె ఎన్నో సలహాలు సూచనలు ఇవ్వడంతో పాటు కుటుంబానికి కూడా దూరంగా బాబా సాహెబ్ అంబేద్కర్ ఉండేలా ధైర్యాన్ని నింపిందని తెలిపారు. అంబేద్కర్ ప్రతి అడుగు లో ఆమె అడుగు వేసి దేశానికోసం ఎంతగానో పాటుపడ్డా రన్నారు. ప్రస్తుతం మహిళ లు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే రమాబాయి పాత్ర ఎంతగానో ఉందన్నారు. ఈ ఉత్సవాల్లో సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, ఉయ్యాల నరసయ్య, గోరువంతుల నారాయణ, మాల సంఘ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బలిజ సంతోష్ కుమార్, ఉపాధ్యక్షుడు గురు మంతుల సత్తయ్య, కోశాధికారి సామల వేణుగోపాల్, నాయకులు సిరికొండ రాములు, కల్లూరి దేవయ్య, మోచి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గ మాతా విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు

**సూర్య సారంగాపూర్**





సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలో భేడ బుడుగా జంగాల కాలనీ వాసులు శుక్రవారం దుర్గ మాతా విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గా మాతా, లక్ష్మి దేవి ఉత్సవ విగ్రహాలను వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మూడు రోజుల పాటు విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు జరుగగా శుక్రవారం చివరి రోజున భక్తులకు నిర్వాహకులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.కాలనీ వాసులు దుర్గ మాతా ను దర్శించుకొని ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చౌడరపు గంగాధర్, సింగల్ విండో అధ్యక్షుడు గురునాథం మల్లారెడ్డి, భేడ బుడుగ సంఘం అధ్యక్షుడు రాజేందర్, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, గంగరాజం, రమేష్, రాజశేఖర్ రాజేందర్, రాజేష్ లక్ష్మీనారాయణ, కళ్యాణ్, అంజన్న, గంగారెడ్డి, రాములు, భీమయ్య, హరీష్, అంజి, అర్జున్ పాల్గొన్నారు.

## కోర్టు సమన్లు ధిక్కరించిన వ్యక్తులకు జైలు శిక్ష

**సూర్య పెగడపల్లి**



కోర్టు సామాన్లు ధిక్కరించిన ఐదుగురు వ్యక్తులకు వారం రోజులు జైలు శిక్ష పడినట్లు ఎస్సై సిహెచ్ రవికిరణ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పరిసే రాయమల్లు, నామ సాని రాజయ్య, నామసాని రాజకుమార్, ఎనగందుల విక్రమ్, సట్టా నాంపల్లి వ్యక్తులకు పలు కేసులలో ఐదుగురు వ్యక్తులకు కోర్టు సమన్లు అందజేయగా, కోర్టులో హాజరు కాకుండా కోర్టు ఆదేశాలను ధిక్కరించి గత కొన్ని రోజులుగా తప్పించుకొని తిరుగుతున్న వ్యక్తులపై వారెంట్ జారీ కాగా బుధవారం వ్యక్తులను అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపరచగా జగిత్యాల జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వినీల్ కుమార్ జడ్జి ఐదుగురు వ్యక్తులకు వారం రోజుల జైలు శిక్ష విధించారు. ప్రతి ఒక్కరు కోర్టు ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది వెంకటరెడ్డి, బి సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేదిక్ మందుల కంపెనీ యజమానికి రూ 10,000 జరిమానా

**సూర్య జగిత్యాల**

ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఆరోగ్య వాదనలు చేస్తూ ఆయుర్వేద మందులు తయారు చేస్తున్న రోహిణి బయోకేర్ అనే కంపెనీకి రూ. 10,000/- జరిమానా లేదా నెల రోజుల జైలు శిక్ష విధిస్తూ జగిత్యాల జూనియర్ సివిల్ జడ్జి టి. జితేందర్ శుక్రవారం తీర్పు చెప్పినట్టు డ్రగ్స్ ఇన్స్పెక్టర్ వి. ఉపేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 2024వ సంవత్సరంలో జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ వి.ఉపేందర్ తనిఖీల్లో భాగంగా సిగ్న-డి స్టోన్ క్యాప్సూల్స్ అనే ఆయుర్వేదిక్ మందు లేబుల్ పై తప్పుదోవ పట్టించే ఆరోగ్య వాదనలు ఉండడంతో హిమాచల్ ప్రదేశ్ కు చెందిన ఈ కంపెనీకి డ్రగ్స్ & మ్యాజిక్ రెమెడీస్ ఆక్ట్ 1954 ప్రకారం కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో వాదనలు విన్న న్యాయమూర్తి కంపెనీ యజమానికి పదివేల రూపాయలు 10,000/- జరిమానా లేదా నెల రోజులు జైలు శిక్ష విధించినట్లు జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ వివరించారు.

## శుచి, శుభ్రత తోనే ఆరోగ్యం

**సూర్య, కోరుట్ల టౌన్**



మనం నివసించే పరిసర ప్రాంతాలు శుచి, శుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి అన్నారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణములో డ్రై డే కార్యక్రమము నిర్వహించారు. పట్టణంలోని వార్డులలో నీరు నిలువ వున్న నీటి తొట్టిలు, కూలర్, టైర్సులను మున్సిపల్ సిబ్బంది శుభ్రపరిచారు. వార్డు ప్రజలకు డ్రై డే కార్యక్రముపై తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్స్, ఆర్పీలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గొర్రెలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

**- పశు వైద్యధికారి మనిషా పటేల్**

**సూర్య మెట్‌పల్లి**



మూడు నెలల వయస్సు దాటిన జీవలకు వ్యాధి నిరోధక టీకాలు తప్పని సరిగా వేయించాలని మండల వైద్యాధికారిణి డాక్టర్ కొమ్మెర మనిషా పటేల్ రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని వెల్లుల్ల గ్రామంలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు పోచమ్మ వ్యాధి నివారణ టీకాలను వేశారు. పోచమ్మ వ్యాధి వచ్చిన జీవులలో జ్వరం, కంటి, ముక్కు స్రావాలు ఏర్పడడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, శరీరం బొబ్బలు వచ్చి మేత తీసుకోకుండా క్షీణించి చనిపోతాయని ఇలాంటి లక్షణాలున్న గొర్రెలను ఆరోగ్యంగా ఉన్న గొర్రెలను వేరుగా చేసి ఉంచాలని, పశువుల షెడ్లను శుభ్రంగా ఉంచి షెడ్ల చుట్టూ పురుగుల మందులు పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఆమె వెంట పశు వైద్య సహాయక సిబ్బంది రమణయ్య ఉన్నారు.

## జగిత్యాలలో స్వర్ణకారులు ఆందోళన

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల పట్టణంలోని కొందరు జువెలరీ షాప్ యజమానులు స్వర్ణకారులను ప్రజలను మోసం చేస్తూ నాణ్యతలేని బిస్కెట్ బంగారం అమ్ముతున్నారని దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం దుకాణాలు బంద్ చేసి ఆందోళన నిర్వహించారు. మార్కెట్ వెనుక స్వర్ణకార వీధిలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో జిల్లా స్వర్ణకార సంఘం నాయకులు గన్నేరువరం బుచ్చయ్య, సత్యనారాయణ, కనపర్తి రవి, సంతోష్, కత్తురోజ్ను గిరి, స్వర్ణకారులు పాల్గొన్నారు.

## లోంక రామన్నకు వెండి నాగ భరణం కిరీటంను బహూకరించిన యాగండ్ల

**సూర్య - కథలాపూర్**



మండలంలోని పోతారం గ్రామ శివారులో ఉన్న లోంక రామేశ్వర స్వామికి యాగండ్ల రమేశ్ గౌడ్ శుక్రవారం రూ.25 వేల విలువ గల వెండి నాగ భరణ కిరీటంను ఆలయ కమిటీ నిర్వాహకులకు బహుకరించారు. తనవంతు సాయంగా దేవుడికి వెండితో చేయించిన నాగ భరణం అర్పించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాజీ సర్పంచు ధర్మపురి జలంధర్, మాజీ ఎంపీటీసీ పులి హరి ప్రసాద్, మల్లయ్య, కల్లూరి రమేశ్ యాదవ్, పాలెపు నరేష్, బత్తుల చంద్రశేఖర్, మనోజ్, సత్తయ్య తదితరులు వెండి ధాతను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## రిటైర్డ్ కార్మికునికి 200 గజాల ఇంటి స్థలాలు ఇవ్వాలని వినతి



**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేసి పదవీ విరమణ పొందిన రిటైర్డ్ కార్మికునికి 200 గజాల ఇంటి స్థలాలు ఇవ్వాలని రిటైర్డ్ కార్మికులు బిఎంఎస్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి రమాకాంత్, యాదగిరి సత్తయ్యలకు అందజేశారు. రామగిరి మండలం సెంటినరీకాలనీ బిఎంఎస్ కార్యాలయం ఆవరణలో సింగరేణి రిటైర్డ్ కార్మికులకు బిఎంఎస్ నాయకుల మధ్య చర్చ గోష్టి నిర్వహించారు. గత 26 సంవత్సరాల నుండి చాలిచాలని పెన్షన్ స్కీమ్ తో సతమతం అవుతూ, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి రీవైజ్ చేయాలని, 1998 జిఓ ఉన్న పెన్షన్ మాత్రం పెరగడం లేదని, ఇది ఎవరిది లోపం ఎవరికి శాపం ఇప్పటికైనా మానవత దృక్పథంతో ఆలోచించాలని, అలాగే సిపిఆర్ఎంఎస్ మెడికల్ స్కీమ్ విషయానికి వస్తే ఉచితంగా ఇవ్వవలసిందిపోయి 40 వేల రూపాయలు తీసుకుని ఇస్తున్నారని, మెడికల్ స్కీమ్ 25 లక్షలకు పెంచాలని, ఆదాయ పరిమితికి లోబడి ఉన్న విశ్రాంత కార్మికులకు తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని, వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని, మినిమం పెన్షన్ 20 వేలు ఉండాలని, ప్రతి రిటైర్డ్ కార్మీకునికి 200 ఇంటి గజాల స్థలాలు ఇవ్వాలని, లేదా ఇందిరమ్మ ఇల్లు అయిన ఇవ్వాలని వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గౌతం శంకరయ్య, ఉపాధ్యక్షులు వేగోళపు మల్లయ్య, అడ్వైజర్ నూనె రాజేశం, ట్రెజరర్ రాజా సమ్మయ్య, కొండ సమ్మయ్య, పట్నం సత్యనారాయణ, సమ్మయ్య, కే.ఐలయ్య, తోట మొండయ్య, చెలుకల జవహర్, వేపసెట్టి రాజన్న, అప్పుల పోచయ్య, మామిడి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పూర్తిస్థాయిలో యంత్రాలను వినియోగించి, భద్రతతో లక్ష్యాలను అధిగమించాలి

**- ఆర్జీ-3 జిఎం నరేంద్ర సుధాకరరావు**




**సూర్య, సెంటినరీ కాలనీ**

యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. శుక్రవారం ఆర్జీ-3 డివిజన్ ఓసిపి-2 ఉపరితల గని నందు ట్రాక్టర్ ఇండియా లిమిటెడ్ కంపెనీకి చెందిన 40 టన్నుల సామర్థ్యం గల సుమారు 1 కోటి 73 లక్షల విలువ చేసే నూతన క్రేన్ యంత్రాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త యంత్రాలను కొనుగోలు చేయడం కొరకు అనుమతులను మంజూరు చేసిన సంస్థ సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. సంబంధిత ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ యంత్రాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకొని భద్రతతో కూడిన ఉత్పత్తిని అందరము కలిసికట్టుగా పనిచేసి సాధించుకోవాలని, యంత్రములో ఏవైతే రక్షణ పరికరాలు అమర్చి ఉన్నాయో వాటిని అవసరం వచ్చినప్పుడు తూచా తప్పక ఉపయోగించి ప్రమాదాలు జరుగకుండా భద్రతతో పనిచేయాలని యంత్రంలో చిన్న మరమత్తు పని ఉన్నా త్వరగా రిపేరు చేయించుకోవాలని, భద్రత, జాగ్రత్త చర్యలను తూచా తప్పక పాటించాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ సింగరేణి లోనే ఓసీపీ-2 ప్రాజెక్ట్ ముందు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, రామిళ్ళ మనోహర్, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర బాబు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఏం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎం.వి.ఎన్.ఎ.చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, బేస్ వర్క్ షాప్ ఇంచార్జ్ ఉపేందర్, పిట్ కార్యదర్శి బి.పోషం, లతో పాటు ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కావటి సతీష్‌కు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్

**సూర్య మంథని రూరల్**



మంథని మండలం కన్నాల గ్రామానికి చెందిన కావటి సతీష్ కుమార్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టర్‌రేట్ లభించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో ఆచార్య కిషన్ రావు పర్యవేక్షణలో ఒగ్గు మందెచ్చు కళారూపాల సాహిత్యం సమ పరిశీలన అనే అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ అందుకున్నాడు. సతీష్ ప్రాథమిక విద్యాభ్యాసం మంథనిలో పూర్తిచేసి పీజీ ఎంఏ తెలుగు ఎంట్రన్స్ లో ఐదవ ర్యాంకు సాధించి ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ పూర్తి చేసి పిహెచ్ డి కూడా సాధించాడు. 10 జాతీయ సెమినార్లు, ఐదు అంతర్జాతీయ సెమినార్లలో పత్ర సమర్పణ చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఓయూ జేఏసీ అధ్యక్షుడిగా పోరాటం చేసి తెలంగాణ సాధనకు ఎంతో కృషి చేసి పోలీస్ కేసులను కూడా ఎదుర్కొన్నారు. గ్రామీణ ప్రాంత నిరుపేద ఒగ్గు కళాకారుల కుటుం బానికి చెందిన స్వర్గీయ కావటి మల్లయ్య రాజమ్మ దంపతులకు ఆరుగురు సంతానంలో సతీష్ ఐదవ సంతానం. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని నిరూపించాడు ఒగ్గు కథకుల కుటుంబంలో జన్మించి ఒగ్గు కథలోనే పీహెచ్డీ చేసిన మొట్టమొదటి వ్యక్తిగా గుర్తింపు సాధించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన చదువుకు సహకరించిన తన తల్లిదండ్రులు, అక్క బావలకు, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ప్రొఫెసర్లు ఆచార్య కిషన్ రావు, సాగే కమలాకర్ శర్మ, కాసిం, సూర్య ధనుంజయ్, రఘు, విజయలక్ష్మి, వైస్ ఛాన్సలర్ నిత్యానందరావులకు కృతజ్ఞతలు తెలిపారు. కావటి సతీష్‌కు డాక్టరేట్ రావడం పట్ల ఓయూ జేఏసీ నేతలు, స్నేహితులు బంధు వులు, ఒగ్గు కళాకారులు, కన్నాల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## సీనియర్ న్యాయవాదిపై దాడి అమానుషం

**సూర్య మంథని**



ప్రముఖ సీనియర్ న్యాయవాది గంధం శివపైన దాడి అమానుషమని మంథనికి చెందిన హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హనుమకొండ ట్రాఫిక్ సీఐ సీతారెడ్డితో కలిసి కొంతమంది గంధం శివపై దాడి చేయడం అమానుషమైన ఘటనని, ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఇనుముల పేర్కొన్నారు. న్యాయవాది దాడి పైన ప్రభుత్వం స్పందించి వెంటనే విచారణ జరిపించి, నిందుతులపైన కఠినమైన చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## తాహసిల్దార్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన మాజీ ఎంపీటీసీ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల తహసీల్దారుగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన పి. జగదీశ్వర్ రావును మిర్జంపేట్ మాజీ ఎంపీటీసీ పోశాల సదానందం మర్యాద పూర్వకంగా కలిసి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పుప్పాల రవి, ఉయ్యాల వైకుంఠం, బిల్లా సుధాకర్ రెడ్డి, తోడేటి రాములు, ఉయ్యాల సంపత్ తదితరులు ఉన్నారు.

## మహిళా కండక్టర్‌తో దురుసుగా ప్రవర్తించిన ఇద్దరిపై కేసు నమోదు

**- చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**- రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఎవరైనా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్ హెచ్చరించారు. రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం మద్యం మత్తులో ఆర్టీసీ మహిళా కండక్టర్‌తో దురుసుగా ప్రవర్తించి దౌర్జన్యానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.కరీంనగర్ నుండి మంథని వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు గురువారం రోజు రాత్రి 9.00 గంటల సమయంలో సెంటినరీ కాలనీలోని తెలంగాణ చౌరస్తా వరకు చేరుకునే సరికి మద్యం మత్తులో ఉన్నటువంటి ఇద్దరు వ్యక్తులు కారును ర్యాష్‌గా నడుపుకుంటూ వచ్చి బస్సుకు అడ్డంగా పెట్టి బస్సు డ్రైవర్‌తో వాగ్వాదానికి దిగడంతో అడ్డుగా వెళ్లినటువంటి కండక్టర్‌పై దురుసుగా ప్రవర్తించి దౌర్జన్యానికి దిగడంతో అక్కడున్న స్థానికులు అడ్డుకున్నారని తెలిపారు. ఇట్టి విషయమై ఆర్టీసీ కండక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కమాన్పూర్ మండలం గుండారం గ్రామనికి చెందిన రాచకొండ రవి, మోతె రాజయ్యలపై కేసు నమోదు చేసి కారు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుని మృతి

**సూర్య మంథని**



మంథని పట్టణం గంగాపురి సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. తన ద్విచక్ర వాహనంపై వస్తున్న మంథని బోయినిపేట గొల్ల గూడెంకు చెందిన మిరియాల హర్షవర్ధన్‌ను గంగాపురి క్రాస్ రోడ్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో కిందపడి తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని స్థానికులు సమాచారంతో 108 అంబులెన్స్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేలోగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కాగా ప్రమాదానికి కారణమైన వాహనం, పూర్తి వివరాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు చోరీ పై నిఘా పెంచండి

**- టూటౌన్ పోలీసులకు సమాచారం అందించండి**

**- ఎస్సై సురేష్, విద్యుత్ ఏఈ మహేందర్ రెడ్డి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు చోరీపై నిఘా పెంచాలని గోదావరిఖని టూటౌన్ ఎస్ఐ సురేష్, రామగిరి విద్యుత్ ఏఈ కోరండ్ల మహేందర్ రెడ్డిలు గ్రామస్థులను కోరారు. రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో టూటౌన్ సిఐ నక్క ప్రసాద్ రావు సూచన మేరకు ట్రాన్స్ఫార్మర్ల చోరీ జరగకుండా చర్యలపై శుక్రవారం రైతులతో అవగాహన సదస్సు నిర్వహించారు.గ్రామ శివారులో అపరిచితులు ఎవరు సంచరించిన, అనుమానితంగా ఎవరు కనిపించిన వెంటనే 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. రాత్రిపూట గ్రామ శివారు రైతులు గస్తీ తిరగాలని సూచించారు. పోలీస్ సిబ్బందితో శివారు ప్రాంతాల్లో పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, విద్యుత్ సిబ్బంది లైన్ ఇన్స్పెక్టర్ అప్పాసి నాగరాజు, లైన్ మెన్ రాజేందర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ సామాజిక వర్గ రిజర్వేషన్ హర్షనీయం

**- జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోటికారి కిషన్ జి**

**సూర్య మంథని**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కుల గణన బిల్లులో భాగంగా బీసీ సామాజిక వర్గానికి 42% రిజర్వేషన్ కల్పించడం హర్షనీయమని పెద్దపెల్లి జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దశాబ్దాల సుదీర్ఘ పోరాటం తర్వాత మాదిగ ఉపకులాల వర్గీకరణ మంత్రి మండలి ఆమోదించడం, బీసీలకు రిజర్వేషన్ కల్పించడం గొప్ప విషయమని ఆయన పేర్కొన్నారు. బీసీ, మాదిగ ఉపకులాలకు అండగ నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని ఆయన కోరారు.

### జనాభా ప్రాతిపదికన

# సంక్షేమ పథకాలు అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**సూర్య ధర్మపురి**

జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక బ్రాహ్మణ సంఘ భవనంలో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఫిబ్రవరి 4న చరిత్రలో ఎవరు ఊహించని విధంగా సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఎస్సీల 30 ఏళ్ల ఏబిసిడి వర్గీకరణ చట్టసభలో ఆమోదించిన విషయాన్ని వెంటనే రాష్ట్ర ముఖ్య మంత్రి అసెంబ్లీ సమావేశంలో ప్రకటించడం జరిగిందన్నారు. చట్టసభలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ, బీసీ కులగనన పై చర్చించడం తనకు ఎంత సంతోషంగా ఉందన్నారు. తనను నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించి చట్టసభలో మాట్లాడే అవకాశాన్ని కల్పించినందుకు ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు తాను ఎంతో రుణపడి ఉంటానన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా ఉండాలని కమిటీ నియమించి ప్రజల అభిప్రాయలు సేకరించి, ఎస్సీ వర్గీకరణ, కులగణన చేయడం జరిగిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మందకృష్ణ మాదిగ చేస్తున్న ఉద్యమాన్ని అణిచివేసిందన్నారు. అంతేకాకుండా మందకృష్ణ మాదిగను జైలుకు పంపించింది బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాదా అని ప్రశ్నించారు. బీసీ జనగణన, ఎస్సీ వర్గీకరణ మంత్రివర్గం ఆమోదించడంతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగడముతో మా నాయకుడు రేవంత్ రెడ్డి ప్రజలలో ఎదగడం బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. బీసీ కులగల ఎస్సీ వర్గీకరణకు సహకరించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిలకు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఫిబ్రవరి 18 నుండి 25 లోగా అన్ని నియోజక వర్గాలలో దళిత సంఘాల తరపున మంత్రులకు సన్మాన సభలు ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, నాయకులు బాదినేని రాజేందర్, చిలుముల లక్ష్మణ్, మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షులు చీపిరిశెట్టి రాజేష్, కుంట సుధాకర్, సింహరాజు ప్రసాద్, సుముఖ్, స్తంభంకాడి గణేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడి నుండి రక్షణ కల్పించండి

**- అంబేద్కర్ విగ్రహం వద్ద బాధితుల నిరసన**

**- చర్చనీయాంశంగా మాజీ ఎమ్మెల్యే ఆడియో రికార్డ్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే నుండి రక్షణ కల్పించాలని గంభీరావుపేట మండలానికి చెందిన బాధితులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టిన బాధితులు కాంగ్రెస్ నాయకుడి వేధింపుల నుండి ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. మండలంలోని భూములను కబ్జా చేస్తూ తమ భూములను లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నాడని, ఇచ్చిన డబ్బులను అడిగితే చంపుతామని బెదిరిస్తున్నాడని, అంగన్వాడీ ఉద్యోగికి ప్రమోషన్ ఇప్పిస్తానని డబ్బులు తీసుకున్నాడని బాధితులు సీనియర్ కాంగ్రెస్ నాయకుని పై ఆరోపణలు చేశారు.

**- చర్చనీయాంశంగా మారిన ఆడియో రికార్డు**

గంభీరావుపేట మండల కేంద్రంలోని ఒక అంగన్వాడీ ఉద్యోగికి ప్రమోషన్ ఇప్పిస్తానని లక్ష యాభై వేల రూపాయలు తీసుకున్నట్లు మాజీ ఎమ్మెల్యే మాట్లాడిన ఆడియో రికార్డ్ జిల్లాలో సంచలనం సృష్టిస్తోంది. అంగన్వాడీ ఉద్యోగి నుండి లక్ష యాభై వేలు తీసుకున్నట్లు స్వయంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాట్లాడిన మాటలు ఆ ఆడియో రికార్డులో వినిపిస్తున్నాయి. దీంతో ఎంతో పేరున్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడి వైఖరి పై సిరిసిల్లలో చర్చ నడుస్తోంది. శుక్రవారం నిరసన చేపట్టిన వారిలో బాధితులు,శంకర్ కొప్పు,అమృత, దేవలక్ష్మి,సంతోష్ మహబూబ్, ఆంజనేయులు, రాజు, నాంపల్లి, మల్లేశం బాలరాజు, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమకారులు మారవేణి రంజిత్ కుమార్ ఉన్నారు.

## అయ్యప్ప ఆలయంలో అంగరంగా వైభవంగా ప్రాణ ప్రతిష్ట

**- ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ**

**సూర్య, ఇల్లంతకుంట**





మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో అంగరంగా వైభవంగా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించగా శుక్రవారం మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.అనంతరం ఈ సంద ర్భంగా అయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధిలో తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చా రు. గురు స్వాములు, వేద మూర్తులైన బ్రహ్మణోత్తమంలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్ పర్సన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి,మాజీ ఎంపిపిలు వూట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్, నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి,మామిడి నరేష్, కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి, ఆనంద రెడ్డి, కాసుపాక రమేష్, ఎం. రాజు, చిట్టి ప్రదీప్ రెడ్డి, జెట్టి మల్లేశం,మధు, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## హెడీఎఫ్ సి బ్యాంక్ డిజిటల్ తో 160 రకాల సేవలు

**- సీనియర్ మేనేజర్ గొడిసెల శ్రీకాంత్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



హెడీఎఫ్ సి బ్యాంక్ డిజిటల్ తో 160 రకాల సేవలు పొందవచ్చని మంథని బ్యాంక్ సీనియర్ మేనేజర్ గొడిసెల శ్రీకాంత్ అన్నారు. ఆర్జీ–3 డివిజన్లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులతో వారు అవగాహన సదస్సు నిర్వహించారు. బ్యాంక్ యొక్క ఆన్లైన్ సర్వీసులు అయిన వాట్సాప్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, నెట్ బ్యాంకింగ్, స్మార్ట్ వెల్త్ అప్లికేషన్ గురించి వివరించారు. వీటి ద్వారా 160 పైగా వివిధ రకాలు అయిన బ్యాంకింగ్ సేవలను పొందవచ్చు అని తెలియజేశారు. సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్ అయిన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన యొక్క వివరాలను తెలియజేశారు. ఈ సదస్సులో ఇరవై మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశం

**సూర్య, బోయినపల్లి**



బోయిన్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈనెల 10వ తారీఖు నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ ఈనెల 10 తేదీ ఆల్బెండజోల్ టాబ్లెట్ మింగించలని. 1 నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం టాబ్లెట్ పొడిచేసి, 2–3 సంవత్సరాల పిల్లలకు ఒక టాబ్లెట్ పొడిచేసి, 3–19 సంవత్సరాల పిల్లలకు ఒక టాబ్లెట్ ఏదైనా ఆహారము తీసుకున్న తర్వాత నమిలి మింగించవలెను, ఖాళీ కడుపుతో టాబ్లెట్ తీసుకోరాదు. ఈ టాబ్లెట్లు ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్ల యందు అంగన్వాడి స్కూల్లో యందు గల పిల్లలకు వేయిచున్నారు. ఒకవేళ ఆరోజు వేసుకొని పిల్లలు తిరిగి ఈనెల 17వ తారీకు తీసుకోగలరు. ఇట్టి సమావేశానికి ఎంఈఓ శ్రవణ్ కుమార్, హెల్త్ సూపర్వైజర్స్ శశికుమార్, హేమలత ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల, ఏ ఎన్ ఎంలు,ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## క్రైస్తవుల అభివృద్ధి కోసం కృషి చేయాలి

**సూర్య, రాయికల్**



క్రైస్తవుల అభివృద్ధి కోసం ఐక్యత కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా పాస్టర్స్ అసోసియే షన్ అధ్యక్షులు బడుగు లాజరస్ అన్నారు.రాయికల్ మండల పాస్టర్ ల సమావేశం పట్టణం లోని జీసస్ నూతన యెరూషలేము చర్చి లో జరిగింది.ఇట్టి సమావేశం రాయికల్ మండల పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు దులూరి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ క్రైస్తవులు అందరూ,పాస్టర్స్ అందరూ ఐక్యత తో వుండాలని అన్నారు.అనంతరం ప్రార్థనలు నిర్వహించారు.ఈ సమావేశంలో పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు,నాయకులు బడుగు లాజరస్,రవి పాస్టర్,తిమోతి,దులూరి ప్రసాద్, హనోక్,బర్నాబాస్,ఎజ్రా,దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## గంబీర్‌పూర్ పి ఎ సి ఎస్ ను తనిఖీ చేసిన వ్యవసాయాధికారి

**సూర్య-కథలాపూర్**



మండలంలోని గంబీర్ పూర్ పి ఎ సి ఎస్‌ను శుక్రవారం మండల వ్యవసాయాదికారి యోగిత తనిఖీ చేశారు. ఇందులో భాగంగా స్టాక్ రిజిస్టార్, బిల్ బుక్స్‌లను పరిశీలించారు.ఈ సందర్భంగా సి ఇ వో తదితరులు ఉన్నారు.

## అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్, రిమాండ్

**- పి డి ఎస్ రైస్ కొనుగోలు చేస్తే కఠిన చర్యలు**

**- ఎస్సై కె. శ్రీకాంత్ గౌడ్**

**సూర్య, ఇల్లంతకుంట**

అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై కె. శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.శుక్రవారం మండలంలోని ముస్కానిపేట గ్రామ శివారులో కొనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన గంట ఎల్లయ్య 32 అనే వ్యక్తి గంగిరెద్దుల కులం అనునతడు పి డి ఎస్ రైస్ అక్రమంగా ప్రజల నుండి కొనుగోలు చేసి నిల్వ వుంచినట్లు నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు వెళ్లి సోదా చేయగా బియ్యాన్ని స్వాదినం చేసుకున్న ట్లు తెలిపారు. పి డి ఎస్ రైస్ అక్రమంగా కొనుగోలు చేసినట్లుయితే కేసు తప్పవని హెచ్చరించారు.

## రామగిరి ఏఎస్ఐ కి సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండల పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఏఎస్ఐ ఈదునూరి స్వామిని ఘనంగా శాలువాతో సన్మానించారు. అంకిత భావంతో పనిచేసి పలు పదోన్నతులు పొందిన స్వామిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో నూనె రాజేశం, వేగోళపు మల్లయ్య, సదానందం, కళాధర్ రెడ్డి, కొండ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## విధులలో చేరిన రామగిరి తహసీల్దార్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండల తహసీల్దార్‌గా పి.సుమన్ శుక్రవారం విధులలో చేరారు. ఆయన ముత్తారం మండలం నుంచి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. డిప్యూటీ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస, ఆర్ఐ లు కె.మహేష్ బాబు, గడ్డం రవిశంకర్, సీనియర్ సహాయకులు పానగంటి సంపత్‌లు కలిసి అభినందనలు తెలిపారు.

## మోడల్ స్కూల్‌ను సందర్శించిన జడ్జి స్వప్న రాణి

**సూర్య- సుల్తానాబాద్**



మండలంలోని గర్రెపల్లిలో గల తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజిని గర్రెపల్లి లో పెద్దపల్లి జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయ సేవ అధికార కార్యదర్శి కే. స్వప్న రాణి శుక్రవారం సందర్శించారు. పాఠశాల నిర్వహణ,తరగతి గదులు, విద్యాబోధన, మధ్యాహ్న భోజనం నిర్వహణ, ప్రయోగశాలను, గ్రంథాలయం తో పాటు వివిధ మౌలిక వసతులు పరిశీలించారు. క్రమశిక్షణ తో శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. జడ్జి వెంట పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ వై. కొండయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# కేసిరెడ్డి లావణ్య - నర్సింహా రెడ్డి దంపతులకు ఆత్మీయ సన్మానాలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 26 వార్డు ప్రజలు ఆ వార్డు తాజా, మాజీ కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య - నర్సింహారెడ్డి దంపతులను శుక్రవారం వార్డు ప్రజలు, అభిమానులు ఘనంగా సన్మానించారు. గత 15 ఏళ్ళుగా లావణ్య నర్సింహా రెడ్డి దంపతులు వార్డులో సేవలందిస్తున్నారు. గతంలో మేజర్ గ్రామ పంచాయతి, నగర పంచాయతి వార్డు మెంబర్ గా, తదనంతరం మున్సిపాలిటి లో కౌన్సిలర్ గా కేసిరెడ్డి లావణ్య వరుసగా మూడు పర్యాయాలు గెలుపొంది సేవలందించారు. వార్డులో స్థానిక ప్రజలతో నిత్యం మమేకమై ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారు. ఇటీవల లావణ్య పదవీ కాలం ముగిసిన సందర్భంగా వార్డులో పలువురు ఘనంగా సన్మాన కార్యక్రమాలు జరిగాయి. ప్రతి ఇంటి నుండి లావణ్య నర్సింహారెడ్డి దంపతులను ఘనంగా సన్మానిస్తున్నారు. వార్డులో ఉన్న ప్రజల స్థానిక అవసరాలు గుర్తించి పని చేయడం, ఒక్క పిలుపుతోనే వారి అవసరాలు తీర్చడం, విస్తృతంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం చేశారు. ప్రజాప్రతినిధిగా కౌన్సిలర్ లావణ్య - నర్సింహా రెడ్డి దంపతులు పూర్తి స్థాయిలో విజయం సాధించారనే అభిప్రాయం సర్వత్రా



వ్యక్తమవుతోంది. 15 ఏళ్ళ క్రితం పట్టణ నడి ఒడ్డున అభివృద్ధి లో వెనుకబడిన వార్డుగా ఈ వార్డు ఉండేది. కాగా కౌన్సిలర్ గా ఉన్న లావణ్య, ఆమె భర్త నర్సింహా రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభుత్వ, అధికారుల, వార్డు ప్రజలు, వ్యాపారుల సహకారంతో హుజురాబాద్ కు వన్నె తెచ్చే విధంగా వార్డులోని అన్ని వీధుల్లో అభివృద్ధి పనులు చేపట్టి అందరి ప్రశంసలు అందుకున్నారు. అన్ని వీధుల్లో వంద శాతం సిసి రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేసారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు హరితహారం నిర్వహించారు. ఇంకా అనేక సంక్షేమ, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితిలోనూ ధైర్యంగా ప్రజలకు అండగా నిలిచి సేవా కార్యక్రమాలు నిర్వహించి భరోసా ఇచ్చారు. హుజురాబాద్ పట్టణానికి గుండెకాయ గా, వ్యాపార, వాణిజ్యం కూడలిగా, మోడల్ గా ఉన్న వార్డులో పూర్తి స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. ప్రతి ఇంటికి నల్లా నీళ్లు, అన్ని వీధుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ సౌకర్యం కల్పించి సమస్యలు లేని వార్డుగా తీర్చిదిద్దడం లో కౌన్సిలర్ లావణ్య దంపతులు సఫలీకృతం అయ్యారు. ప్రజలు, వ్యాపారులు తమ దృష్టికి తీసుకువచ్చే పారిశుధ్య ఇతర సమస్యలను క్షణాల్లో పరిష్కరించారు. వార్డులో ఎవరికి ఏ ఆపద ఉన్న మేమున్నాం అంటూ భరోసా ఇచ్చారు. లావణ్య దంపతులు పార్టీలకు అతీతంతా ప్రజల మనసులు గెలుచుకున్నారు. ఇటీవల కౌన్సిలర్ గా ఐదేళ్ల పదవి కాలం ముగిసిన సందర్భంగా కేసిరెడ్డి లావణ్య నర్సింహారెడ్డి దంపతులకు ప్రజలు పార్టీలకు అతీతంగా వార్డు ప్రజలు మద్దతు ఇస్తూ ఘనంగా సన్మానిస్తూ అభిమానాన్ని చాటుతున్నారు. భవిష్యత్తులోనూ వారి సేవలు ఇలాగే కొనసాగించాలని కోరుతున్నారు. వార్డు ప్రజలు, వ్యాపారుల మద్దతు, సహకారంతోనే తాము వార్డులో అభివృద్ధి, సంక్షేమ, సేవా కార్యక్రమాలు నిర్వహించగలిగామని వారన్నారు. తమను ఇన్నాళ్లు ఆదరించిన వార్డు ప్రజలకు, అభిమానులకు కేసిరెడ్డి లావణ్య - నర్సింహా రెడ్డి దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజలు తమ సహకారాన్ని కొనసాగించాలని కోరారు.

# టిబి రహిత సమాజం కోసం కృషి చేయాలి

**సూర్య, హుజురాబాద్**



టిబి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భారత ప్రభుత్వం చేపట్టిన టిబి ముక్త్ అభియాన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని డిటిసి ఓ. రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో టిబి ముక్త్ గ్రామ పంచాయతి కార్యక్రమంలో భాగంగా ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతి కార్యదర్శిలకు టిబి ఫ్రీ గ్రామపంచాయతి కాన్సెప్ట్ పైన ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించడానికి కృషి చేయాలి అని అన్నారు. హుజురాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ జిల్లాను టిబి రహిత గ్రామాలుగా తయారు చేయడానికి మనం కృషి చేయాలని అన్నారు. కొత్త కేసులను గుర్తించడమే కాకుండా వారికి ధైర్యం చెప్పి వారికి వ్యాధి నయం అయ్యేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ పిహెచ్సి డాక్టర్ మధుకర్, హుజురాబాద్ ఎంపిడిఓ తూర్పాటి సునీత, హెచ్ఈవో పంజాల ప్రతాప్, ఎస్టిఎస్ శ్రీనివాస్ రెడ్డి, ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్, డిస్ట్రిక్ట్ లీడ్ ప్రభాకర్, ఎన్టిఈపి సిబ్బంది సుశాంత్, పంచాయతి కార్యదర్శులు, ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణ దినోత్సవంపై అవగాహన సదస్సు

**సూర్య, ఇల్లందకుంట**



ఈనెల 10న జరిగే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పై శుక్రవారం మండల వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ముందస్తు అధికారుల సమావేశాన్ని నిర్వహించి ఉపాధ్యాయులకు, అంగన్వాడీ టీచర్లకు, ఏఎన్ఎం, ఆశాలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ తులసి దాస్ మాట్లాడుతూ ఆల్బెండజోల్ మాత్రల యొక్క ప్రాముఖ్యతను వివరించి, 1-2 సంవత్సరాల వయస్సు లోపల ఉన్న పిల్లలకు సగం మాత్రను, 2 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు పూర్తి స్థాయి మాత్రను ఇవ్వాలని సూచించారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలకు, రక్త హీనత ఉన్న పిల్లలకు ఖచ్చితంగా ఈ మాత్రను వాడాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు అన్నిట్లల్లో నిర్వహించాలన్నారు. ఈనెల 10న అనుకోని కారణాల వల్ల ఎవరైనా ఈ మాత్రలను వేసుకోకపోతే, మరల 17న ఈ మాత్రలను అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుల్లయ్య, తహసిల్దార్ రాణి, ఎంఈఓ కే .రాములు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# నేడే జవహర్ నవోదయ పరీక్ష

**సూర్య, చొప్పదండి**

జవహర్ నవోదయ విద్యాలయ చొప్పదండి లో 9వ, 11వ తరగతిలో పరిమిత సీట్లకై జరుగు ప్రవేశ పరీక్ష కోసము కరీంనగర్ పట్టణంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపాల్ పి.మంగతాయారు తెలిపారు.

9వ తరగతిలో ప్రవేశానికి గాను 1340 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 11వ తరగతి లో ప్రవేశానికి 1278 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అభ్యర్థులందరికీ కరీంనగర్ పట్టణంలో 12 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ప్రతి ఒక్కరు హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకురావాల్సి ఉంటుందని హాల్ టికెట్ లేని యెడల పరీక్ష రాయుటకు అనుమతించబడదన్నారు.అలాగే హాల్ టికెట్ తో పాటుగా ఆధార్ కార్డు ప్రూఫ్ ను తీసుకు రావాల్సి ఉంటుందని అభ్యర్థులందరూ తప్పనిసరిగా 10 గంటల లోపు పరీక్ష కేంద్రానికి రావాలని లేటుగా వచ్చిన వారిని పరీక్ష రాయుటకు అనుమతి ఉండదని తెలిపారు. హాల్టికెట్స్ లో ఇచ్చిన సూచనలన్నీ తప్పనిసరిగా పాటించాలని సూచించారు.



# వైభవంగా మహాలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలో మహాలింగేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు రాజు శర్మ ఆధ్వర్యములో శుక్రవారం శ్రీ గణపతి, శ్రీ పార్వతీ సమేత శ్రీ మహ లింగేశ్వర స్వామి ప్రథమ వార్షిక మహోత్సవం వైభవంగా జరిగింది. 12 మంది జంటల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వాల బాలకిషన్ రావు దంపతులు హోమంలో పాల్గొన్నారు. అనంతరం పండితులు ప్రత్యేక అర్చనలో భాగంగా గణపతి పూజ, పుణ్యవాచనం, రక్షాబంధనం, అష్టోత్తర శత ఘటీత్సవం, అలంకరణ, మూల మంత్ర హోమం, పూర్ణాహుతి, కుంభప్రోక్ష ఇత్యాది కార్యక్రమాలతో పాటు మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి, హరిహర క్షేత్ర ఆలయ చైర్మన్ కొమ్మిడి వెంకట్ రెడ్డి, సింగిరెడ్డి సమ్మిరెడ్డి, డీలర్ ఉయ్యాల చంద్రమౌళి, పోతరవేన తిరుపతి, రాచర్ల సుధాకర్, కాసనగట్టు కరుణాకర్, గిరవేన సమ్మయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ 127 వ జయంతి వేడుకలు శుక్రవారం హుజురాబాద్ అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ రమాబాయి అంబేద్కర్ తన జీవితాన్ని త్యాగం చేసి అంబేద్కర్ లండన్ లో చదువుకునే రోజుల్లో తను కూలి పనులు చేసి కష్టపడి సంపాదించిన డబ్బులను అంబేద్కర్ కు పంపించి అండగా నిలిచారని, ఆమె ఆశయాలను దళిత బహుజనుల ఉదరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి కమిటీ చైర్మన్ ఖాలిక్ హుస్సేన్, పూలే జయంతి కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్, స్వామి రెడ్డి, సొల్లు బాబు, సొల్లు సునీత, వేల్పుల రత్నం, విష్ణుదాస్ గోపాలరావు, తులసి లక్ష్మణమూర్తి, డాక్టర్ తడికమల్ల శేఖర్, పాక సతీష్, మట్టెల తిరుపతి, వేల్పుల ప్రభాకర్, బొద్దు ఐలయ్య, మోరే సతీష్, రామ్ రాజేశ్వర్, ఇల్లందుల సమ్మయ్య, దాట్ల ప్రభాకర్, మేకల మొగిలి, కింసారపు తిరుపతి, మంద రాజు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధిపై అవకాశాలు పెంచుకోండి

**- శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



స్వయం ఉపాధి పై అవకాశాలు పెంచుకోవాలని శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు అన్నారు. రామగిరి మండల బేగంపేట ఎక్స్ రోడ్ నూతనంగా ఏర్పాటు చేసిన హనుమాన్ ట్రేడర్స్ ను శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ప్రారంభించారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. రత్నాపూర్ గ్రామంలోని లక్ష్మి గార్డెన్స్ లో నాగేపల్లి గ్రామానికి చెందిన నిడిగొండ రాజేశ్వరి - కీర్తిశేషులు సాంబయ్య కూతురు లలిత -మధుకర్ ల వివాహ వేడుకల్లో శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రొడ్డ బాపు, జిల్లా ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ విద్యా సంవత్సరం పది లో మార్పులు చేసిన ప్రభుత్వం

**- సీనియర్ విద్యావేత్త డాక్టర్ ఒల్లాల శ్రీనివాస్**

**సూర్య- సుల్తానాబాద్**



2024- 2025 విద్యా సంవత్సరం పదో తరగతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎస్ఎస్సి బోర్డు కౌన్సిల్ పలు మార్పులు చేసిందని విద్యార్థులు అవగాహన పెంచుకొని పరీక్షలకు సిద్ధం కావాలని సీనియర్ విద్యావేత్త డాక్టర్ ఒల్లాల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి పది పరీక్షలు రాసే విద్యార్థులకు 24 పేజీల బుక్ లెట్ ఇస్తారని, గతంలో విడిగా పేపర్లు ఇచ్చేవారని, అన్సర్లు రాసిన పేపర్ల ను దారంతో కట్ట వలసి వచ్చేదని ప్రస్తుతం అలాంటి అవసరం లేదన్నారు. పేపర్ల్లు బదులు బుక్లెట్ మాత్రమే ఇస్తారని, ఈ ఏడాది నుంచి గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేశారని కేవలం విద్యార్థులకు మార్కులు మాత్రమే వేస్తారని అన్నారు. ఇంటర్నల్, తియరి పరీక్షల మార్కులను కలిపి మొత్తం మార్కులు వేస్తారని, ఈ ఒక్కసారి మాత్రమే ఇంటర్నల్ మార్కులు ఉంటాయని వచ్చే ఏడాది నుండి ఇంటర్నల్ మార్కులు ఉండవని అన్నారు. వంద మార్కులకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈసారి పదవ తరగతి మెమోపై పర్మినెంట్ ఎడ్యుకేషన్ నంబర్ అనగా పెన్ నంబర్ను ప్రత్యేకంగా ప్రింట్ చేస్తారని, ఒక వ్యక్తికి ఆధార్ నెంబర్ ఎలాగో విద్యార్థులకు పెన్ నెంబర్ అలాగే పని చేస్తుందన్నారు. సైన్సులో బయో సైన్స్ ,ఫిజికల్ సైన్స్ పేపర్స్ ను రెండు రోజులపాటు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులు ప్రతి ఒక్కరు అవగాహన కల్పించుకుని పరీక్షలకు సిద్ధం కావాలని డాక్టర్ శ్రీనివాస్ సూచించారు.



# అట్టహాసంగా నామినేషన్ వేసిన ప్రసన్న హరికృష్ణ

- భారీగా తరలి వచ్చిన పట్టభద్రులు
- ఒగ్గు డోలు నృత్యాలు, డప్పు చప్పులతో ర్యాలీగా వచ్చిన ప్రసన్న హరికృష్ణ
- హరికృష్ణకు మద్దతుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ గౌడ్





**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ ప్రసన్న హరికృష్ణ శుక్రవారం అనుచరగణం, మద్దతు దారులు, అభిమానులు, పట్టభద్రులు భారీగా వెంట తరలి రాగా నామినేషన్ ధాఖాలు చేసారు. కరీంనగర్ ఎస్సారార్ కాలేజీ నుండి ఓగ్గుడోలు నృత్యాలు, అభిమానుల నృత్యాలుతో ఓపెన్‌టాప్ జీపులో కోర్టు చౌరస్తా, ఆర్ అండ్ బి గెస్ట్ హుజ్ , తెలంగాణ చౌక్ ,ప్రతిమ మల్టీప్లెక్స్ మీరుగా కలెక్టరేట్ చేరుకుని తన నామినేషన్‌ను ధాఖాలు చేసారు. ర్యాలీకి ముందు ఎస్సారార్ కాలేజీ వద్ద భారీగాతరలి వచ్చిన పట్టభద్రులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మీరు ఉన్నరనే భరోసాతో ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచానని, యువతకు, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు



కల్పించేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మాటిచ్చారు.నామినేషన్ వేసిన అనంతరం కలెక్టరేట్ వద్ద మీడియా పాయింట్ వద్ద విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ తన 19 సంవత్స రాల ప్రభుత్వ ఉద్యోగ జీవితానికి రాజీనామా చేసి నిరుద్యోగులు, ఉద్యోగులు, యువత పక్షాణ ప్రశ్నించే గొంతుకనై వారి సమస్యలను పరిష్కరిం ప చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చానన్నారు. పట్టభద్రులు, మేధావులు మౌనం వీడాల్సిన సమ యం ఆసన్నమైనదని, ఇప్పుడు మౌనం వీడ కుంటే ఎప్పటికి మౌనంగా ఉండాల్సి వస్తుంద న్నారు. విద్యావ్యాపారం చేసే వ్యక్తులు, ఊసరవెల్లి రంగులు మార్చినట్టు,తోడేలు జింక చర్మం కప్పుకు న్నట్లుగా రాజకీయాల్లోకి వస్తున్నా రని వారికి తగిన బుద్ది చెప్పాలన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఫీజుల్లో నయా పైసాకూడా తగ్గించలేని వారు ఇప్పుడు విద్యారు ధులకు న్యాయం చేస్తామని, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చేస్తానని ఉత్తర కుమారు డిలా ప్రగ ాల్భలు పలుకుతున్నారని ఆయన ఏద్దేవా చేసారు. ఐఐటి, నీట్, అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో విద్య అందిస్తున్నమని విద్యార్థుల, వారి తల్లిదండ్రులను పీడించి వేలాధి కోట్ల రూపాయలు ఆస్తులు, బిల్డింగ్‌ల మీద బిల్డింగ్‌లు కట్టిన వ్యక్తులు ఇప్పుడు వాటిని కాపాడుకోవడానికే రాజకీ యాల్లోకి వచ్చారన్నారు. పట్టభద్రులు, యువత, నిరుద్యోగులు, ఉద్యోగులు వాస్తవాలు గమని ంచాలన్నారు. మీ వాడిగా, మీ గొంతుకగా, మీ సమస్యల పరిష్కరానికి నిత్యం పోరాటం చేయడానికే పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ వేయడం జరిగిందన్నారు. మీరు ఇస్తున్న ప్రోత్సాహం నేను ఎన్నటికి మరిచి పోను, మీలో ఒక్కడిగా మీ సమస్యల పరిష్కరానికి శక్తివంచన లేకుండా పోరాటం చేస్తానని, మీ సమస్యలను పరిష్కరిం పచేస్తు పట్టభద్రులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో నిత్యపోం ాటం చేస్తానని ఆయన ఈ సందర్భంగా పట్టభ్ర దులకు, నిరుద్యోగులకు మాటిచ్చారు. ఈ నామినేషన్ల కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, నిరుద్యోగులు, పట్టభద్రులు, ప్రసన్న హరిక్రిష్ణ టీం సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# డైరీ, టెక్స్ టైల్ రంగాలలో ఎగుమతులకు చిత్తశుద్ధితో కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

డైరీ, టెక్స్ టైల్ రంగాలలో ఎగుమతుల కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ,సిరిసిల్ల జిల్లా నుంచి ఎగుమతి చేసేందుకు వీలుగా అవ కాశం ఉన్న 2,3 ఉత్పత్తులను గుర్తించి వాటిని ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. నాబార్డ్, ఎం.ఎస్.ఎం.ఈ లు, జాతీయ డైయిరీ డెవలప్మెంట్ బోర్డు తో సమన్వయం చేసుకుంటూ పాల ఉత్పత్తులు, సిరిసిల్ల బ్రాండ్ తో వస్త్రాలు తయారు చేసే ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. వీటికి బ్రాండింగ్ కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో యాక్టివ్ గా ఉన్న ఎఫ్.పి.ఓ లకు ఎక్కువ మార్కెటింగ్ అందేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో కే.వి.ఎస్. శైలజా, పర్సనల్ ప్రైవేట్ సెక్రటరీ,అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్స్, కామర్స్, ఇండస్ట్రీ మంత్రిత్వ శాఖ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వి.రవీందర్ రెడ్డి, సాగర్, ఏ.డి. హ్యాండ్లూమ్స్ %డ% టెక్స్టైల్, విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్,లీడ్ బ్యాంకు మేనేజర్ టి.ఎన్.మల్లి ఖార్జున్, టెక్స్టైల్ పార్క్ పరిశ్రమల అసోసియేషన్ అధ్యక్షుడు అన్నల్ దాస్ అనిల్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు టి.హనమంతు,ఎం.ఏ. భారతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ల సమస్యలను పరిష్కరించడాని పోటీలో దిగుతున్నాను

- ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ అభ్యర్థి డాక్టర్ మొహమ్మద్ ముస్తాక్ అలీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్: ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి అభ్యర్థిగా డాక్టర్ మొహమ్మద్ ముస్తాక్ అలీ నేడు తన నామినేషన్‌ను అధికారికంగా దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “గ్రాడ్యుయేట్ల సమస్యలను పరిష్కరించడానికి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు, విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి నేను ఈ పోటీకి దిగుతున్నాను” అని పేర్కొన్నారు. ఈ ఎన్నిక గ్రాడ్యుయేట్ల భవిష్యత్తును ప్రభావితం చేసే అత్యంత కీలకమైనదని ఆయన తెలిపారు. “మీ ఓటు మీ హక్కు, మీ భవిష్యత్తును నిర్ణయించేది. అందరూ ఓటు హక్కును వినియోగించుకుని, సరైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలి” అని కోరారు.

## భారీ మెజారిటీ తో గెలిచి...

# సీఎం రేవంత్ రెడ్డి, సోనియాగాంధీకి గిఫ్ట్ ఇస్తా

- కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా భారీ మెజారిటీ తో గెలిచి... సీఎం రేవంత్ రెడ్డి, సోనియాగాంధీకి గిఫ్ట్ ఇస్తానని... కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి అన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ లో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తనపై నమ్మకంతో టికెట్ కేటాయించిన కాంగ్రెస్ అధిష్టానానికి ధన్యవాదములు తెలియజేశారు. కాంగ్రెస్ నమ్మకాన్ని నిలబెడతానని చెప్పారు. ఫిబ్రవరి 10వ తేదీన రెండో సెట్ నామినేషన్ దాఖలు చేయనున్నానని తెలిపారు. భారీ ఎత్తున ర్యాలీ చేపట్టబోతున్నామని చెప్పారు. అనతి కాలంలోనే కాంగ్రెస్ నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించిందని కొని యాడారు. పార్టీ పథకాలతో పాటుగా నరేంద్రుడి నవరత్నాలు పేరిట మేనిఫెస్టోతో పట్టభద్రుల వద్దకు చేరుకోబోతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డితోపాటు ఆయన కుటుంబీకులు, సన్నిహితులు పాల్గొన్నారు..





## విద్యావంతుల, పట్టభద్రుల హక్కుల కోసం పోరాడుతా..

# సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

- బిజెపి గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి - నామినేషన్ దాఖలు చేసిన అంజిరెడ్డి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్ , మెదక్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీబిజెపి అభ్యర్థి అంజిరెడ్డి శుక్రవారంరోజున కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి , జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి





అంజిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా నిరుద్యోగులు, పట్టభద్రులు గత బి ఆర్ ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాల నిర్లక్ష్యానికి మోసపూరిత వాగ్దానాలకు బలయ్యారన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ భృతి, ఉపాధి కల్పన పేరుతో రెండు పార్టీలు నిరుద్యోగ పట్టభద్రులకు తీవ్ర నష్టం చేశాయని తెలిపారు. ఎన్నికల సందర్భంగా తాత్కాలిక హామీలతో ఆకర్షించి రెండు పార్టీలు పట్టభద్రులను తీవ్రంగా మోసగించాయన్నారు. ఈ ఎన్నికలు విద్యావంత ులైన ఓటర్లకే కాకుండా రాష్ట్ర భవిష్యత్తు కూడా కీలకమన్నారు. ఎందుకంటే ఏడాది కింద ప్రతి నెల నిరుద్యోగ భృతి ప్రతి నెల రూ.4000 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ , నేటికీ ఏ ఒక్కరికి ఇవ్వలేదని , నిరుద్యోగుల ను మోసం చేసిన కాంగ్రెస్ కు ఈ ఎన్నికల్లో ఓట్లు వేస్తే నిరుద్యోగ పట్టబ్ర దులు ఉజ్వల భవిష్యత్తును నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. అందుకే నిరుద్యోగ పట్టభద్రులకు లోగడ జరిగిన అనుభవాలను, నష్టాలను దృష్టిలో ఉంచుకొని, కాంగ్రెస్ బిఆర్ఎస్ ల మోసాలను గ్రహించి , బిజెపికి ఈ ఎన్నికల్లో ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. విద్యావంతుల, పట్టభద్రుల గొంతుకనై వారి సమస్యల పరిష్కారం కృషి చేస్తానని , బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా మొదటి ప్రాధాన్యత ఓటుతో తనను గెలిపించి అంజిరెడ్డి ఈ సందర్భంగా కోరారు. ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు, జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ నాంపల్లి శ్రీనివాస్, వైద రామానుజ%శీ%, గాజుల స్వప్న, మామిడి చైతన్య , నాగసముద్రం ప్రవీణ్, ఉప్పరపల్లి శ్రీనివాస్, ఈసంపల్లి మహేష్ ,రాగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు 30 నామినేషన్లు

## - గ్రాడ్యుయేట్స్ స్థానానికి 28,టీచర్ ఎమ్మెల్సీకి 2

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు శుక్రవారం మొత్తం 30 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో గ్రాడ్యుయేట్ స్థానానికి 28 మంది, ఉపాధ్యాయ స్థానానికి ఇద్దరు నామినేషన్లు సమర్పించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నామినేషన్లు స్వీకరించారు.

**పట్టభద్రుల ఎమ్మెల్సీకి స్థానానికి..**

కరీంనగర్ మంకమ్మతోటకు చెందిన దయ్యాల ఓం ప్రకాష్, కరీంనగర్ క్రిస్టియన్ కాలనీకి చెందిన డాక్టర్ బండారి రాజ్ కుమార్, కరీంనగర్ క్రిస్టియన్ కాలనీకి చెందిన వి.నరేందర్ రెడ్డి, మంచిర్యాల జిల్లా జన్నారం మండలం శ్రీరామ్ నగర్ కు చెందిన డాక్టర్ రాపాల రాజు, కరీంనగర్ కోతిరాంపూర్ కు చెందిన న్యాంతాబాద్ జనార్ధన్ పట్టపద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ వేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం రామచంద్రపూర్ కు చెందిన చిన్నమైల్ అంజిరెడ్డి, కరీంనగర్ భగత్ నగర్ కు చెందిన సంకినేని మధుసూదన్ రావు, ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడకు చెందిన బక్వాడ బాలాజీ, కరీంనగర్ విద్యానగర్ కు చెందిన మెక్కు హేమలత పటేల్, జగిత్యాల జిల్లా కండ్లపల్లి కి చెందిన చందా సాయికుమార్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కి



నామినేషన్లు సమర్పించారు.

మెదక్ జిల్లా తుప్రాన్ కు చెందిన ఎనరెల్లి సాయిబాబా, కరీంనగర్ నగరానికి చెందిన సర్దార్ రవీందర్ సింగ్, సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ మండలం అమరావరంనకు చెందిన దార మనోహర్, సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ కు చెందిన లింగం కృష్ణ, హనుమకొండ జిల్లా కమలాపూర్ కు చెందిన శనిగరపు రమేష్ బాబు పట్టభద్రుల స్థానానికి నామినేషన్లు దాఖలు చేశారు.

పెద్దపెల్లి జిల్లా మంథని మండలం పుట్టపాక కు చెందిన సిహెచ్ పురుషోత్తం, కరీంనగర్ నగరానికి చెందిన ప్రసన్న హరికృష్ణ, నిర్మల్ పట్టణానికి చెందిన ఎన్.శ్రీనివాస్, వరంగల్ జిల్లా కాజీపేట మండలం మడికొండకు చెందిన జంక్షన్ బక్క, సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ కు చెందిన సోమగాని నరేందర్ గ్రాడ్యుయేట్ స్థానానికి నామినేషన్లు సమర్పించారు.

మంచిర్యాల జిల్లా గౌతమి నగర్ కు చెందిన జావిద్ అహ్మద్, సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కేతవారిగూడెంనకు చెందిన బడే నరసయ్య, మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం మల్లంపేట కు చెందిన అంగ సంపత్ యాదవ్, కరీంనగర్ నగరానికి చెందిన మహమ్మద్ ముస్తాక్ అలీ, మెదక్ జిల్లా పల్లికోటానుకు చెందిన నాచారం చంద్రశేఖర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కి నామినేషన్లు దాఖలు చేశారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణానికి చెందిన మధనం గంగాధర్, సిద్దిపేటకు చెందిన దేవునూరు రవీందర్, మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన పెద్దపల్లి సత్యనారాయణ పట్టభద్రుల ఎమ్మెల్సీ కి నామినేషన్ వేశారు.

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి నామినేషన్లు..**

సిద్దిపేటకు చెందిన వంగ మహేందర్ రెడ్డి, నిజామాబాద్ నగరానికి చెందిన ముత్తారం నరసింహస్వామి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి



నామినేషన్ దాఖలు చేశారు.

**మరో సెట్ నామినేషన్లు..**

ఇదివరకే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి యాదగిరి శేఖర్ రావు తరపున రంగు శ్రీనివాస్ మరో సెట్ నామినేషన్ సమర్పించారు. ఇది వరకే నామినేషన్ సమర్పించిన జమ్మికుంటకు చెందిన సిలివేరి శ్రీకాంత్, జగిత్యాల జిల్లా ధర్మపురి కి చెందిన వేముల కరుణాకర్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి మరో సెట్ నామినేషన్ సమర్పించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి కి చెందిన వేముల విక్రం రెడ్డి, నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం చిట్టాపూర్ కు చెందిన అబ్బగోని అశోక్ గౌడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి మరో సెట్ నామినేషన్ సమర్పించారు.

రాపాల రాజు, బక్వాడ బాలాజీ, సాయిబాబా రెండు సెట్ల నామినేషన్ వేశారు. ఉపాధ్యాయ స్థానానికి ఇదివరకే నామినేషన్ వేసిన మల్కా కొమురయ్య తరపున మల్కా నవీన్ మరో సెట్ నామినేషన్ సమర్పించారు. ఇదివరకే నామినేషన్ వేసిన వై.అశోక్ కుమార్ మరో సెట్ దాఖలు చేశారు. వంగ మహేందర్ రెడ్డి రెండు సెట్ల నామినేషన్ సమర్పించారు.

**07.02.2025 వరకు మొత్తం నామినేషన్లు**

శుక్రవారం నాటికి మొత్తం 58 మంది నామినేషన్లు వేశారు. ఇందులో 49 మంది పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ సమర్పించగా 9 మంది ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి నామినేషన్లు దాఖలు చేశారు.

# షేక్ సాబీర్ అలీ, కాటిపల్లి రాజు అరెస్ట్

## - సీఐ వరగంటి రవి



**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లికి చెందిన షేక్ సాబీర్ అలీ, కాటిపల్లి రాజు ని అరెస్టు చేసినట్లు పట్టణ సీఐ వర గంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం, ఎండి అరిఫుద్దీన్ అనే వ్యక్తి తనకు ఉండబడిన సర్వేనెంబర్ 464 లోని ప్లాట్ నెంబర్ 4 భూమి విషయంలో కాటిపల్లి రాజు కాటిపల్లి సంధ్య కాటిపల్లి లక్ష్మి అక్రమంగా ప్రవేశించి ఎలాంటి పత్రాలు లేకుండా అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి దొంగ డాక్యుమెంట్లు తయారుచేసి ఆ స్థలంలో టెంటు వేసుకొని నిరాహార దీక్ష చేస్తున్నారని ఫిర్యాదు చేయగా బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. వీరికి మద్దతుగా సామాజికవేత్త ముసుగులో షేక్ సాబీర్ అలీ కాటిపల్లి రాజు అనే వ్యక్తులు భూ యజమానిని భయభ్రాంతులకు గురి చేయగా వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలే లక్ష్యంగా సామాజికవేత్త ముసుగులో ఎన్నో అక్రమాలు చేసిన షేక్ సాబీర్ అలీపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సామాజికవేత్త ముసుగులో అక్రమాలకు పాల్పడుతూ న్యూసెన్స్ క్రియేట్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న షేక్ సాబీర్ అలీ, తనది కాని భూమిపై కబ్జాకు ప్రయత్నించిన కాటిపల్లి రాజు పై పలు ఫిర్యాదులు రావడంతో కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ పేర్కొన్నారు. తనకు సంబంధం లేని ఒక భూ వివాదంలో తల దూర్చి భూ యజమానిని ఇబ్బందులకు గురి చేస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేయడంతో బాధితులు ఫిర్యాదు చేశారని గతంలో కూడా జమ్మికుంట పోలీస్ స్టేషన్లో షేక్ సాబీర్ అలీ, కాటిపల్లి రాజు ల పలు కేసులు ఉన్నాయని ఇలాంటి వారు సమాజంలో ఉండడం శ్రేయస్కరం కాదని సిఐ తెలిపారు. చట్ట వ్యతిరేక పనులు ఎవరు చేసిన చట్టం తన పని తాను చేసుకు పోతుందని ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఇలాంటివారిని ఉపేక్షించేది లేదని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# నులి పురుగులతో రక్తహీనత

## - డాక్టర్ శ్రీనివాస్



**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

నులిపురుగులు కడుపులో ఉంటే రక్తహీనత ఉంటుందని ప్రభుత్వాసుపత్రి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 10న ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, అంగన్వాడీల కు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక సంవత్సరం నుంచి 19 ఏళ్ల లోపు ఉన్న వారందరికీ ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాల, అంగన్వాడి సెంటర్లలో ఈ నెల 10న నులిపురుగు నివారణ మాత్రలు వేయనున్నట్లు తెలిపారు. పిల్లల్లో నులిపురుగులు ఉంటే వ్యాధుల లక్షణాలు కనబడతాయి అన్నారు. నులిపురుగులు లేని పిల్లల్లో వ్యాధులు లేకుండా హుషారుగా ఉంటారు అన్నారు. నులిపురుగులు కడుపులో ఉంటే పోషకాలలోపం, ఆకలి మందగించుట, బలహీనత తో పాటు కడుపులో నొప్పి, వికారము, వాంతులు, విరోచనాలతో పాటు బరువు తగ్గుతారు అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పిల్లలకు తప్పకుండా నులిపురుగు మాత్రలు వెయ్యాలి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు భావన, చందన, ఎంఈఓ మహేష్, పి హెచ్ ఎన్ భాగ్యలక్ష్మి, హెచ్ ఈఓ శ్రీనివాస వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ బాలికల గురుకులంలో అదనపు కలెక్టర్ అరుణశ్రీ రాత్రి బస

**సూర్య-గోదావరిఖని:**



పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ శుక్రవారం రాత్రి రామగుండం ఎస్సీ బాలికల గురకుల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో పాటు భోజనం చేసి రాత్రి బస చేశారు. వసతి గృహాన్ని కలియతిరిగి విద్యార్థులకు అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. గురుకులంలోని డార్మెంటరీ, క్లాస్ రూమ్, పారిశుధ్య నిర్వహణ, భోజన హాల్, వంట గది, వంట సామాగ్రి భద్ర పర్చే ప్రదేశాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. పిల్లలతో మాట్లాడి హాస్టల్లో అందిస్తున్న భోజనం నాణ్యత, పారిశుధ్య నిర్వహణ, విద్యాబోధన వంటి వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ మాట్లాడుతూ జిల్లాలోని గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల నిర్వహణను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు పర్యవేక్షించాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ఇందులో భాగంగా బాలికల రెసిడెన్షియల్ స్కూల్ లో నైట్ హాల్ట్ చేస్తున్నట్లు చెప్పారు. రామగుండం ఎస్సీ బాలికల గురుకులంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బాలికలకు ప్రభుత్వం నిర్దేశించిన కామన్ మెన్యూ ను తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 10వ తరగతి, ఇంటర్ పరీక్షల దృష్ట్యా స్టడీ అవర్స్ నిర్వహించాలని అన్నారు. పిల్లలు కూడా హస్టల్ లో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ బాగా చదువుకోవాలని అదుపు కలెక్టర్ సూచించారు.

# డైమండ్ జూబ్లీ జంబూరి క్యాంపు పారమిత స్కౌట్స్ అండ్ గైడ్స్ విధ్యార్థులకు ప్రతిభ అవార్డుల ప్రధానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఇటీవల తమిళనాడులో జరిగిన జాతీయ స్థాయి డైమండ్ జూబ్లీ జంబూరి క్యాంపులో ఐదుగురు మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ విధ్యార్థులు పాల్గొని అద్భుత ప్రదర్శన చేశారని పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు. జాతీయ స్థాయి జంబూరి క్యాంపులో భాగంగా కరీంనగర్ జిల్లా పారమిత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న టి. సాయి వైష్ణవి, కె. శ్రేష్ట, ఎనమిదవ తరగతి చదువుతున్న టి. వైష్ణవి, ఎస్. వర్షిత్, ఎస్. ధనుష్ విధ్యార్థులు గైడ్ కెప్టెన్ ఆద్వర్యంలో తమిళనాడు లో జరిగిన క్యాంపుకు ఎంపిక కావడం జరిగింది. ఇందులో భాగంగా వారం రోజులపాటు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్, జానపద నృత్యాలు, బి. పి. ఎక్సర్సైజ్, క్యాంప్ క్రాఫ్ట్, రంగవల్లి, శారీరక సామర్థ్య పరీక్షలు మొదలగు పోటీలలో పాల్గొన్నారు.ఇట్టి పోటీలలో పాల్గొని విజయాలు సాధించిన విధ్యార్థిని విధ్యార్థులకు పాఠశాలలో జరిగిన అభినందన సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెరిట్ సర్టిఫికెట్స్ ప్రధానం చేసి అభినందించారు. జంబూరి క్యాంపులో పాల్గొన్న పారమిత స్కౌట్స్ అండ్ గైడ్స్ విధ్యార్థులను పారమిత పాఠశాలల అధినేత డా: ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, వినోద రావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, గైడ్ కెప్టెన్ రజిత, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు స్కౌట్స్ అండ్ గైడ్స్ విధ్యార్థులను అభినందించారు.

# రక్తదానం చేసిన యువకుడు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ లోని ప్రభుత్వ దవాఖాన లో మానకొండూర్ మండలం కొండపాక గ్రామానికి చెందిన మహిళకు రక్తం అతి తక్కువ ఉండి ప్రాణాపాయ స్థితిలో ఉండగా ఈ విషయం కొండరాంబాబు లయన్ క్లబ్ జేరిపోతుల వాసు లియో క్లబ్ ద్వారా విషయం తెలుసుకున్న లియో క్లబ్ 320%+% వైస్ ప్రెసిడెంట్ గొనె పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి తన 6 వ సారి రక్త ధనం చేసి మానవత్వం చాటుకున్నాడు.రక్త ధనం చేసిన గొనె పవన్ కళ్యాణ్ కి లయన్స్ క్లబ్ కొత్తపల్లి లియో క్లబ్ అడ్వైసర్ కొండా రాంబాబు, జేరిపోతుల వాసు అభినందనలు తెలిపారు. రక్త ధనం అనంతరం జేరిపోతుల వాసు మాట్లాడుతూ ప్రతి 18 సంవత్సరాలు నిండిన యువత రక్తదానం చేయాలనీ తన కుటుంబానికి తానే రక్తదానము చేసేలాగా ముందుండాలని కోరాడు.

# 'సేవ్ సింగరేణి' కోసం ఉద్యమం తప్పేలా లేదు

## -కొత్త బొగ్గు గనులు రాకుంటే మనుగడ కష్టమే -ఏఐటియుసి నేత వాసిరెడ్డి సీతారామయ్య

**సూర్య-గోదావరిఖని:** సింగరేణి కార్మికుల హక్కుల కోసం, సంస్థ రక్షణ కోసం సింగరేణి వ్యాప్తంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో త్వరలో సేవ్ సింగరేణి పేరు తో ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని గుర్తింపు కార్మిక సంఘం, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి లో ఏడవ సారి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి సంవత్సరం గడిచినా, యాజమాన్యం ఇప్పటి వరకు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కాలానుగుణంగా జరిగే స్ట్రక్చర్డ్, జేసిసి, సిఅండ్ఎండి లెవెల్ సమావేశాలు నిర్వహించడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘంగా తాము గెలిచిన తర్వాత ముఖ్యమైన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఅండ్ఎండి లెవెల్ మీటింగ్ ఏర్పాటు చేయాల్సి ఉండగా, చేయకుండా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ పేరు తో యాజమాన్యం సమావేశాలు ఏర్పాటు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం మొన్న జరిపిన అసెంబ్లీ సమావేశాలకు లేని ఎన్నికల కోడ్ సింగరేణి లో జరిగే సమావేశాలకు ఎక్కడిదని ప్రశ్నించారు. సింగరేణి లో గత పది సంవత్సరాలుగా కార్మికుల సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్ లో ఉన్నాయని, గత



గుర్తింపు సంఘం టిబిజికేఎస్, బిఆర్ఎస్ లు పరిష్కరించక పోవడం వల్ల 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కోల్ బెల్ట్ ప్రాంతంలో, గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసి గెలిపించారని అన్నారు. గత ప్రభుత్వం సింగరేణి లో వేలు పెడితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కాలు పెట్టి మొత్తం సింగరేణిని సర్వనాశనం చేస్తుందని, పూర్తిస్థాయి రాజకీయ జోక్యం సంస్థ అభివృద్ధికి విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని సీతారామయ్య ఆరోపించారు. గతంలో సింగరేణి సంస్థ నష్టాల్లో ఉండి బిఐఎఫ్ఆర్ కు పోతే ఏఐటియుసి ముందుండి కార్మికుల ను చైతన్య పరిచి ఉత్పత్తి ని పెంచి లాభాల్లో కి తీసుకెళ్ళి పది శాతం లాభాల్లో వాటా నుంచి 33 శాతం నేడు కార్మిక వర్గం లబ్ది చేకూర్చడం జరిగిందని, ఇది ఏఐటియుసి సాధించిన హక్కు అని వివరించారు. సింగరేణి ఉన్నతాధికారులు రాష్ట్ర ప్రభుత్వ పెద్దల మాటలు వింటూ సింగరేణి ని ధ్వంసం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని, ఇందుకోసం 'సింగరేణి సేవ్' పేరుతో ఉద్యమం చేయాల్సిన దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ తో సంబంధం లేకుండా తక్షణమే సిఅండ్ఎండి లెవెల్ సమావేశం ఏర్పాటు చేసి మారుపేర్లు, విజిలెన్స్ బాధితుల సమస్య, స్వంత ఇంటి పథకం అమలు, పెర్క్స్ పై ఆదాయపు పన్ను మినహాయింపులు, ఉద్యోగులకు పదోన్నతులు, తదతర సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి కి డైరెక్టర్ ల నియామకాలను వెంటనే చేపట్టాలని, సింగరేణి కాలరీస్ కు రాష్ట్ర ప్రభుత్వం బాకీ పడ్డ రూ.33 వేల కోట్ల ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు ను ప్రైవేటు వారితో తీయవద్దని, పర్మనెంట్ కార్మికుల తో తీయించాలని సూచించారు. కొత్త బొగ్గు బావులు రాకుంటే సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని సీతారామయ్య హెచ్చరించారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో ఏఐటియుసి నాయకులు కొరిమి రాజ్ కుమార్, ఎల్.ప్రకాష్, వై.వి.రావు, కె.స్వామి, ఆరెల్లి పోషం, కందుకూరి రాజారత్నం, జూపాక రాంచందర్, ఎస్.వెంకట్ రెడ్డి, మానాల శ్రీనివాస్, సోహెల్, ఆకునూరి శంకరయ్య, సిర్ర మల్లికార్జున్, నాయిని శంకర్, ఎం.ఎ.గౌస్, బోయిన స్వామి, వేముల అశోక్, తాళ్ళపెల్లి శ్రీనివాస్, ఆకుల సురేష్, జే.దేవయ్య, నంది నరేశ్, పడాల కనకరాజు, పర్లపెల్లి రామస్వామి, ఆర్. రాజేశ్వర్ రావు, బి.ఆర్.కె. రెడ్డి, వినయ్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.73 కోట్లతో కొనుగోలు చేసిన క్రేన్ యంత్రం ప్రారంభించిన జిఎం

**సూర్య, సెంటినరీ కాలనీ:** యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రత తో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించు కోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర



సుధాకరరావు అన్నారు. శుక్రవారం ఆర్జీ-3 డివిజన్ ఓసిపి-1 ఉపరితల గని నందు ట్రాక్టర్ ఇండియా లిమిటెడ్ కంపెనీ కి చెందిన 40 టన్నుల సామర్థ్యం గల సుమారు 1 కోటి 73 లక్షల విలువ చేసే నూతన క్రేన్ యంత్రాన్ని రామగుండం -3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త యంత్రాలను కొనుగోలు చేయడం కొరకు అనుమతులను మంజూరు చేసిన సంస్థ సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. సంబంధిత ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ యంత్రాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకొని భద్రత తో కూడిన ఉత్పత్తి నీ అందరము కలిసికట్టుగా పనిచేసి సాధించుకోవాలని, యంత్రము లో ఏవైతే రక్షణ పరికరాలు అమర్చి ఉన్నాయో వాటిని అవసరం వచ్చినప్పుడు తూచా తప్పక ఉపయోగించి ప్రమాదాలు జరుగకుండా భద్రత తో పనిచేయాలని యంత్రంలో చిన్న మరమత్తు పని ఉన్నా త్వరగా రిపేరు చేయించు కోవాలని, భద్రత, జాగ్రత్త చర్యలను తూచా తప్పక పాటించాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ సింగరేణి లోనే ఓసీపీ-1 ముందు ఉంటుం దని, మున్ముందు కూడా ఇలాగే ఉండాలని అన్నారు. అనంతరం బ్రేక్ లో ఉన్న కోమట్సు డంపర్ ను మరమత్తు చేసి అందుబాటులోకి తీసుకు వచ్చి సంస్థ కు సుమారు కోటి రూపాయలు ఆదా చేసిన ఉద్యోగుల బృందానికి ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, శ్రీనివాసరావు, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర బాబు, ప్రాజెక్ట్ అధికారి జంగేటి రాజశేఖర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎ.ఉదయ్ భాస్కర్, మేనేజర్ ఉదయ్ హరిజన్, బేస్ వర్క్ షాప్ ఇంఛార్జి జీ.వి.సత్యనారాయణ, పిట్ కార్యదర్శులు డి.టి.రావు, సదానందం, లతో పాటు ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం

**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి** తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 25 మంది పిల్లలకు



అక్షరాభ్యాసం చేయించి, బాలింతలు, గర్భిణీ మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కరీంనగర్ రూరల్ సిడిపిఓ శ్రీమతి ఈ కార్యక్రమంలో పాల్గొని, బాలికల పట్ల వివక్షత చూపరాదని సూచించారు. అలాగే, లింగ నిర్ధారణ పరీక్షల కోసం ఒత్తిడి తీసుకుంటే 1098 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు. బాల్య వివాహ నిషేధ చట్టం, గృహహింస చట్టం, వరకట్న నిషేధ చట్టం గురించి అవగాహన కల్పించారు. అలాగే, ఉమెన్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, వృద్ధుల హెల్ప్ లైన్ 14567, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఇస్రాత్ సుల్తానా మహిళా సాధికారిక కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ కవిత పోషణ అభియాన్ ప్రణీత అంగన్వాడీ టీచర్లు, కిశోర బాలికలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## ఘనంగా మాత రామా బాయి అంబేద్కర్ జయంతి వేడుకలు

**సూర్య మల్యాల** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి భీమ్‌రావు అంబేద్కర్ 127 వ జయంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రం బ్లాక్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు మల్యాల ఈశ్వర్, ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షుడు నల్వాల సంజీవ్, మునుగూరి శంకర్, దొనకొండ అనిల్, ఎడిపల్లి రాజన్న ,పో దేటి గంగారం, తిరుపతి ,గంగాధర్, రాకేష్ పాల్గొన్నారు.



## మాజీ సిఎం కేసిఆర్ శాసనసభ సభ్యత్వం రద్దు చేయాలి

**సూర్య, వీణవంక:**



తెలంగాణ రాష్ట్రంలో 2023 డిసెంబర్ 9వ తేదీన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి టిఆర్ఎస్ పార్టీ అధినేత శాసనసభ్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు శాసనసభకు రావడం లేదని, తన శాసన సభ్యత్వాన్ని స్పీకర్ రద్దు చేయాలని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండి. సాహెబ్ హుస్సేన్ అన్నారు. పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసి ప్రజా సమస్యల పట్ల ప్రతిపక్ష హోదాలో అసెంబ్లీలో మాట్లాడవలసిన ప్రతిపక్ష నేత కేసిఆర్ సభ పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సలహాలు, సూచనలు చేయవలసిన కేసిఆర్ సభకు రాకుండా ఫామ్ హౌస్ కే పరిమితమైన వారికి శాసనసభ్యునిగా ఉండే అర్హత లేదన్నారు. తక్షణమే వారి శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్ర తిరుపతి రెడ్డి, జున్నుతుల మధుకర్ రెడ్డి, ఈడునూరి పైడి కుమార్, రాచపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య మల్యాల** మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన మల్యాల నరేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా అలాగే అదే గ్రామానికి చెందిన పొన్నగంటి అంజయ్య మృతిచెందగా వారి కుటుంబ



సభ్యులను శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే సత్యం పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు తాటిపల్లి మాజీ ఎంపీటీసీ దొంగ అనిత ఆరోగ్య కారణంతో హాస్పటల్లో చికిత్స చేయించుకొని డిశ్చార్జ్ ఇంటికివచ్చిన వారిని ఎమ్మెల్యే సత్యం పరామర్శించారు ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నాయకులు దొంగ ఆనందరెడ్డి బత్తిని శ్రీనివాస్ గౌడ్ దారం ఆదిరెడ్డి ముత్యం శంకర్ గౌడ్ శనిగారపు తిరుపతి తొట్ల చంద్రశేఖర్ నేరెళ్ల సతీష్ రెడ్డి మ్యాక లక్ష్మణ శ్రీ కోటి శ్రీకాంత్ కటకం వినయ్ నాగుల పేట సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న అడ్లూరి

**సూర్య ధర్మపురి:** మండల కేంద్రంలోని కర్నెఅక్క పెళ్లి కళ్యాణ మండపంలో శుక్రవారం జరిగిన వివాహ వేడుకల్లో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



పాల్గొన్నారు. లక్ష్మణ్ కుమార్ పర్సనల్ సెక్రటరీ సంగి సాయికిరణ్ సోదరీమణి అనుష మహేష్ ల వివాహ వేడుకల్లో లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంతా కుమారితో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

## బోరింగ్ రిపేర్ చేయించిన తాజా మాజీ సర్పంచ్



**సూర్య, సెంటినరీ కాలనీ** రామగిరి మండలం రత్నపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రాంనగర్ లో బోరింగ్ ను తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివిరావు రిపేర్ చేయించారు. ఎండాకాలం రావడం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని కోరిన వెంటనే రిపేరు చేయించి ఇవ్వడం జరిగింది. బోరింగ్ రిపేర్ చేయించిన తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివిరావు కు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్, ఒర్రె సురేష్, బల్వీందర్ సింగ్, జగన్ సింగ్, వేముల సాగర్, వేముల శ్రీకాంత్, కుమార్, కోట సంపత్ పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సూర్య, సెంటినరీ కాలనీ** కమాన్ పూర్, రొంపి కుంట సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని సబ్ స్టేషన్ ఏఈ నాల అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.00 గంటల నుండి 11.00 గంటల వరకు ఈ రెండు సబ్ స్టేషన్ ల పరిధిలో మరమ్మత్తుల దృశ్య విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. దీంతో మండల కేంద్రంతో పాటు జూలపల్లి, గుండారం, నాగారం, రొంపి కుంట, పేరపల్లి, గుండారం, పెంచికలపేట, సిద్దిపల్లె, లింగాల, రాజాపూర్ గ్రామాల్లో విద్యుత్ 2.00 గంటల పాటు నిలిచిపోతుందని దీనికిగాను వినియోగదారులు సహకరించాలని కోరారు.

# పోలీసు శాఖలో ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం కీలకం

## - రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్

**సూర్య-గోదావరిఖని**

రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ హెడ్ క్వార్టర్స్ లో ఆర్మడ్ రిజర్వ్ (ఏఆర్) పోలీసుల డీ–మొబిలైజేషన్ పరేడ్ ఘనంగా జరిగింది. ఈ మేరకు శుక్రవారం కమిషనరేట్ ప్రాంగణంలో కవాతు ప్రాంగణం సెల్యూట్ బేస్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇక్కడి హెడ్ క్వార్టర్స్ లో నూతనంగా పునరుద్ధరించిన ఆర్మడ్ అధికారుల కార్యాలయాలు, సిబ్బంది బ్యారక్, ఎం.టి.ఓ ఆఫీస్ వద్ద పోలీస్ వాహనాలు వాటర్ సర్వీస్ కోసం ఏర్పాటు చేసిన సర్వీసింగ్ పాయింట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్, ప్రధాన విభాగాలతో పాటు ఏఆర్ విభాగం కూడా ఎంతో సమర్థవంతంగా పనిచేస్తొం



దని అన్నారు. ఎన్నో సమస్యాత్మక పరిస్థితుల్లో, పండుగల బందోబస్తు, ఎన్నికల బందోబస్తు నిర్వహణ, గణేష్ నిమజ్జనం ఊరేగింపు వంటి విధుల నిర్వహణలో ఆర్మ్ రిజర్వు పోలీసుల విధులు ఎంతో బాధ్యతగా ఉంటాయని అన్నారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో 15 రోజుల పాటు సాగిన కమీషనరేట్ అర్మడ్ రిజర్వ్ సిబ్బంది మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమం లో పోలీస్ కవాతులో పోలీస్ కమీషనర్ శ్రీనివాసులు పాల్గొని సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఐదు ప్లటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పరేడ్ నకు ఆర్ఐ అడ్మిన్ దామోదర్ ప్లటూన్ కమాండెర్‌గా వ్యవహరించారు. పదిహేను రోజుల పాటు జరిగిన డీ–మొబిలైజేషన్ కార్యక్రమంలో ఇండోర్, అవుట్ డోర్ ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొన్నారని ఏఆర్ ఏసీపీ ప్రతాప్ సీపీ కి వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన, మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్, కమిషనరేట్ అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ట్రాఫిక్ ఏసిపి జానీ నరసింహులు, ఏఆర్ ఏసిపి ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, ఆర్ఐ దామోదర్, వామన మూర్తి, మల్లేశం, సంపత్, పలువురు ఇన్స్పెక్టర్‌లు, సిపిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సమస్యల పరిష్కారరానికి కృషి

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి**

**సూర్య- సుల్తానాబాద్**



న్యాయవాదుల సమస్యల పరి ష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని కరీంనగర్, అదిలాబాద్, నిజామా బాద్, మెదక్ పట్ట భద్రుల కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవా రం సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ కార్యాలయానికి విచ్చేసి సుల్తానాబాద్ పలువురు పట్టభద్రులను న్యాయవాదులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్ని కల్లో తనకు మద్దతు తెలిపాలని కోరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల చిరకాల వాంఛ అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలుకు తన వంతుగా కృషి చేస్తానని వెల్లడించారు. తాను రాజకీయాలు చేయడా నికి ఎమ్మెల్సీగా పోటీ చేయడం లేదని కేవలం నిరుద్యోగ యువతకు అండ గా ఉండేందుకే తాను రాజకీయాల్లోకి వస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏజీపీ దూడం ఆంజనేయులు, సీనియర్ న్యాయవాది సిహెచ్. సత్యనారాయణ రెడ్డిలతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## సురక్ష హాస్పిటల్ వారి ఉచిత వైద్యశిబిరం

**సూర్య జూలపల్లి**

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రేపు (ఆదివారం) ఉ.9 గ.ల నుండి మధ్యాహ్నం 2 గల వరకు ఆర్థోపెడిక్ సర్జన్ డా.చొక్కారపు రాము సురక్ష హాస్పిటల్ కరీంనగర్ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు భాజపా నాయకులు అమరగాని ప్రదీప్ కుమార్ తెలిపారు.ఈ శిబిరంలో కీళ్ళనొప్పులు,నడుం నొప్పులు, మెడనొ ప్పులు, కీళ్ళవాతం. తొంటినొప్పులు,పోలియో,ఫ్రాక్చర్లు,వంకరకాళ్ళు, సయాటికా, స్పాండిలైటిస్,వంటి సమస్యలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు తెలిపారరు. మండల ప్రజలు ఇట్టి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## డి సి ఎస్ యాప్ ద్వారా యాసంగి పంట నమోదు

**సూర్య రాజంపేట**



రాజంపేట గ్రామంలో యాసంగి పంట వివరాలను డి సి ఎస్ యాప్ ద్వారా నమోదు చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ యాప్ ద్వారా సర్వే నెంబర్, లొకేషన్ ఆధారంగా ప్రత్యక్షంగా పొలానికి వెళ్లి పంట వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుంది. కావున రైతులు తమ పొలాల్లో అందుబాటులో ఉండాలి అని అధికారుల సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో శిల్ప, గ్రామ రైతు చింతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలి

**- బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు పంతం రవి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

భారతదేశంలో జనగణనతో పాటు కులగణను చేపట్టాలని బిసి హక్కు ల సాధన సమితి జిల్లా అధ్యక్షులు పంతం రవి డిమాండ్ చేశారు. ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే బీసీలకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేసే బిల్లు ప్రవేశపెట్టాలని, రాష్ట్రంలో బీసీ జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు పంతం రవి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీ.సీ.ల ను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తుందన్నారు. ఎన్నికలకు ముందు ఈ దేశంలోని ప్రజలందరికీ జనాభా ప్రాతిపదికన హక్కులు కల్పిస్తానని వాగా ్దనం చేసిన బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత తన వాగ్దానాన్ని విస్మరించి ందని ఆరోపించారు. దేశంలో రాష్ట్రంలో 50 శాతం గా ఉన్న బీసీల జీవన ప్రమాణాలు మెరుగు పడకుండా అభివృద్ధి సాధ్యం కాదన్న ఆయన, బీసీలకు సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని,రెండు లక్షల కోట్లతో బీసీ సంక్షేమ,అభివృద్ధి కొరకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని, రాష్ట్రంలో బీసీ జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికల నిర్వహించాలని ఆయన తన వినతి పత్రంలో కోరారు.

## ఘనంగా రమాబాయి జయంతి వేడుకలు

**సూర్య -కోరుట్ల**

సమాజంలో చైతన్యాన్ని నింపి, మహిళల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ సతీమణి రమాబాయి జయంతి వేడుకలు కోరుట్ల పట్టణంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చిన అనంతరం రమాబాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ రమాబాయి బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఎంతగానో సహాయ సహ కారాలు అందించారని గుర్తు చేశారు. రాజ్యాంగం రచించడంలో ఆమోదిం చడంలో ఆమె ఎన్నో సలహాలు సూచనలు ఇవ్వడంతో పాటు కుటుంబానికి కూడా దూరంగా బాబా సాహెబ్ అంబేద్కర్ ఉండేలా ధైర్యాన్ని నింపిందని తెలిపారు. అంబేద్కర్ ప్రతి అడుగు లో ఆమె అడుగు వేసి దేశానికోసం ఎంతగానో పాటుపడ్డా రన్నారు. ప్రస్తుతం మహిళ లు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే రమాబాయి పాత్ర ఎంతగానో ఉందన్నారు. ఈ ఉత్సవాల్లో సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, ఉయ్యాల నరసయ్య, గోరువంతుల నారాయణ, మాల సంఘ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి బలిజ సంతోష్ కుమార్, ఉపాధ్యక్షుడు గురు మంతుల సత్తయ్య, కోశాధికారి సామల వేణుగోపాల్, నాయకులు సిరికొండ రాములు, కల్లూరి దేవయ్య, మోచి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శుచి, శుభ్రత తోనే ఆరోగ్యం

**సూర్య, కోరుట్ల టౌన్**

మనం నివసించే పరిసర ప్రాంతాలు శుచి, శుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామని మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి అన్నారు. జిల్లా కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణములో డ్రై డే కార్యక్రమము నిర్వహించారు. పట్టణంలోని వార్డులలో నీరు నిలువ వున్న నీటి తొట్టిలు, కూలర్, టైర్సులను మున్సిపల్ సిబ్బంది శుభ్రపరిచారు. వార్డు ప్రజలకు డ్రై డే కార్యక్రముపై తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్స్, ఆర్పీలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి ధ్వజయుక్త...

**- మహంకాళి దేవి విగ్రహ ప్రతిష్ట**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలో రెడ్డి సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గణపతి ధ్వజయుక్త శ్రీ మహంకాళి దేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం కన్నుల పండుగగ నిర్వహించారు. పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ, రాచర్ల రవిచంద్ర శర్మ వేద పండితుల మంత్రోత్సవాలతో ఆలయంలో ధ్వజస్తంభ శ్రీ మహంకాళి దేవాలయ ప్రతిష్ట మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ ప్రతిష్ట మహోత్సవంనకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, పీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం పంతులుతో పాటు పలువురు నాయకులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి దర్శించుకుని మంగళహారతులు, ఓడిబియ్యం, కట్నకానుకలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీశైలం ముదిరాజ్ ను భారీ మెజారిటీతో గెలిపిద్దాం

**- నీలం మధు**

**సూర్య సిరిసిల్ల టౌన్**

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముదిరాజ్ ముద్దు బిడ్డ శ్రీశైలం ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ముది రాజ్ సంఘం రాష్ట్ర నాయకులు నీలం మధు, జిల్లా అధ్యక్షుడు చొక్కాల రాము కోరారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న శ్రీశైలం ముదిరాజ్ ను గెలిపించాలని ముదిరించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాల కోసం తెలంగాణ సాధించుకోవాలని ఏకైక లక్ష్యంతో తన కానిస్టేబుల్ పదవిని వదులుకొని ఉద్యమాన్ని చేతబట్టిన శ్రీశైలం ముదిరాజును ఈ పట్టభద్రుల ఎన్నికల్లో గెలిపించుకోవాలని కోరారు. గత పాలకులు,ప్రస్తుత పాలకులు బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని చట్టసభల్లో ముదిరాజులకు ఒక్క స్థానాన్ని కూడా కేటాయించలేదన్నారు.ఇప్పటికైనా ముదిరాజులు, బీసీ,ఎస్సీ, ఎస్టీలు ఏకమై శ్రీశైలం ముదిరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## గల్ఫ్ మృతుడి కుటుంబానికి పరామర్శ

**సూర్య వేములవాడ**

దుబాయ్‌లో చనిపోయిన వేముల వాడ పట్టణంలోని తిప్పాపూర్ వాసి గుడిసె మల్లేశం కుటుంబాన్ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా థామస్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 రోజుల క్రితం దుబాయిలో గుడిసె మల్లేశం బతుకు తెరువు కోసం దుబాయ్ వెళ్ళా డని, అక్కడ అతడు లేబర్ పని చేస్తుండగా మట్టి కూలి చనిపోయాడని తెలిపారు.మృతుడికి భార్య, ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు తల్లిదండ్రు లు ఉన్నారని అన్నారు. కూతురు వికలాంగురాలని, కుమారుడు, కూతురు చదువుకుంటున్నారన్నారు. పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రభుత్వం నుండి సహకారం అందిం చాలని కోరారు. ఎవరైనా కుటుంబానికి సహకారం అందించాలని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో మ్యకల జీవన్, మ్యాకల సంతోష్, ల్యాగల వరప్రసాద్ ఉన్నారు.

## శ్రీ సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండలం పద్మా నగర్ గ్రామంలోనీ శ్రీ సంతోషిమాత ఆలయంలో,మాఘమాసం చివరి రోజు సందర్భంగా మణిద్వీపవర్ణ పారాయణం లో భాగంగా 150 మంది మహిళలతో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించరు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లగిశెట్టి శ్రీనివాస్, జూపెల్లి రాజేశ్వరరావు, గుంటుక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహేందర్ అన్న బాగున్నావా...?

**- కేటీఆర్ కేకే మహేందర్ రెడ్డిల ఆత్మీయ పలకరింపు**

**సూర్య గంభీరావుపేట**

మండల కేంద్రంలో రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ మహంకాళి దేవి ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమా నికి శుక్రవారం కేటీఆర్ రాగా, అక్కడే కేకే మహేందర్ రెడ్డి ఉండడంతో ఇంట్రెస్టింగ్ ఘటన చోటు చేసుకుంది. మహేందర్ అన్న బాగున్నావా అంటూ ఆత్మీయంగా కేటీఆర్ పలకరించి ఇద్దరు ఆలింగనం చేసుకున్నారు. రాజకీయంగా పరస్పర విమర్శలు చేసుకునే వారు ఆప్యా యంగా నవ్వుతూ పలకరించుకునేసరికి అందరూ ఆశ్చర్యపోయారు.

## అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అయ్యప్ప ఆలయంలో మజ్జిగ పంపిణీ

**సూర్య.ఇల్లంతకుంట**

మండల కేంద్రంలో నిర్మిస్తున్న శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప దేవాలయ నిర్మాణం, అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంసందర్భంగా అలయన్స్ క్లబ్ 137/A ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.